సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

ఆదివారం | 10 నవంబర్ 2024 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 19
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం నవమి సా.4.38, ధనిష్ఠ ఉ.7.45 వర్జ్యం మ.2.35 నుంచి 4.06 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.3.50 నుంచి 4.35 వరకు

## మహా ఎన్నికల పేరుతో
# దోపిడీ

**మహా ఎన్నికల సభలో కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ ధ్వజం**

- మహా అఘాడీ పెద్ద మోసగాళ్ల ఏటీఎంగా మహారాష్ట్ర
- బీజేపీకి మహారాష్ట్ర ఆశీస్సులు ఉన్నాయి
- మహాయుతి మహారాష్ట్ర అభివృద్ధిని రెట్టింపు చేస్తుంది
- మాకు మొదటి దేశం అనే భావన ప్రధానం
- గత రెండేండ్లలో 4 కోట్ల ఇళ్లు నిర్మించాం మరి మూడు కోట్లు నిర్మిస్తాం



వివరాలు-6లో

## పర్యాటక రంగంలో
# అద్భుత ఆవిష్కరణ సీ ప్లేన్

- రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీ ప్లేన్ పర్యాటకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- మార్చి నుంచి పర్యాటకులకు సీప్లేన్ అందుబాటులోకి తెస్తాం
- పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హెూదా ఇచ్చాం
- శ్రీశైలం మాస్టర్ ప్లాన్ కొరకు మంత్రులతో కమిటీ
- శ్రీశైలం ప్రెస్ మీట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



2 లో

రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో సీ ప్లేన్ ప్రవేశపెట్టడం అద్భుతమైన ఆవిష్కరణ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం శ్రీశైలం పాతాళగంగ రోప్ వే ఎంట్రీ పాయింట్ వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... శ్రీశైలం ఇదోక దివ్య క్షేత్రం. పరమశివుని 12 జ్యోతిర్లింగాలలో శ్రీశైలం ఒకటి. ఈరోజు ఒక ముఖ్యమైన సీప్లేన్ కార్యక్రమం ఇక్కడ ప్రారంభించడం జరిగింది.

## యుద్ధం విస్తరిస్తే.. పశ్చిమాసియాకే పరిమితం కాదు

- గాజా, లెబనాన్లోపై ఇజ్రాయెల్ భీకర దాడులు
- మరోసారి స్పందించిన ఇరాన్


గాజా, లెబనాన్లలో ఇరాన్ మద్దతు గల హమాస్, హెజ్బొల్లాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే స్పందించిన ఇరాన్ కీలక వ్యాఖ్యలు చేసింది. యుద్ధం విస్తరిస్తే.. దాని దుష్ప్రభావాలు పశ్చిమాసియాకే పరిమితం కావంటూ హెచ్చరించింది. ఈ మేరకు మీడియా కథనాలు వెల్లడించాయి.


6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అవినీతిపరులను తలకిందులుగా
# వేలాడదీస్తాం


6 లో

వినీతిపరులను తలకిందులుగా వేలాడదీస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఝార్ఖండ్ లోని పాలము ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఝార్ఖండ్ ముక్తి మోర్చా సంకీర్ణ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతిమయ సర్కారుగా మారిందని.. ఇకనైనా ప్రజలు వారిని గద్దె దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## మన దేశంలో సమానత్వం ఉంది


6 లో

- అద్భుతమైన పడికట్టు పదాలకు మోసపోవద్దని సూచన
- పితృస్వామ్యం మీ కలలను సాధించకుండా నిలువరించలేదని వ్యాఖ్య
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కీలక వ్యాఖ్యలు


## డిసెంబర్ నాటికి
# లక్ష ఇల్లు పూర్తి

- ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల కల సాకారం
- కుప్పంలోని ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించనున్నాం
- మంత్రి సారథి

24 నాటికి రాష్ట్రంలో లక్ష ఇల్లు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇంటి తాళం చెవులు అప్పచెప్పే బృహత్తర కార్యక్రమం ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా చేపట్టనున్నామని మంత్రి సారధి తెలిపారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు కల్పించాలనేది సిఎం చంద్రబాబు నాయుడు లక్ష్యంగా తీసుకున్నారని తెలిపారు.శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఆంధ్ర రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాలలో హౌసింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు.


3 లో

## అంతా ఇంతే!




చెల్లి తల్లి అంటేనే గౌరవం లేదు ఇక మిగిలిన మహిళల మీద ఏముంటుంది

## ఖతార్ నుంచి హమాస్
# బహిష్కరణ



- ఇజ్రాయిల్-హమాస్ వార్లో కీలక పరిణామం..
- హమాస్ లీడర్లను బహిష్కరిస్తూ ఖతార్ కీలక నిర్ణయం..
- డొనాల్డ్ ట్రంప్ విజయంతో మారుతున్న పరిస్థితులు..

వివరాలు-6లో

## పేద విద్యార్థుల చదువును
# పట్టించుకోరా?

- కాంట్రాక్టర్లకు బిల్లలు చెల్లిస్తున్నారు
- మూసీ ప్రక్షాళనుక రూ.1లక్షా 50 వేల కోట్లు
- బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.5వేల కోట్లు చెల్లించలేరా..?
- స్కాలర్ షిప్స్, ఫీజులు చెల్లించక పోవడం దుర్మార్గం
- వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య



7 లో

## సీ ప్లేన్ అద్భుతం



2 లో

- పర్యాటకులకు మధురానుభూతిని కలిగించే సీప్లేన్లు త్వరలోనే మరిన్ని ప్రాంతాల్లో ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు
- టూరిజం సర్క్యూట్ల ద్వారా రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి చేస్తున్నం
- దేవాలయ దర్శనంతో పాటు ప్రకృతి సౌందర్యంలో ప్రయాణికుడు విహరించేలా ప్రణాళికలు
- పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

## దక్షిణ కొరియాలో నిలిచిన
# విమానాలు, ఓడలు


6 లో

- జీపీఎస్ వ్యవస్థను ఉత్తర కొరియా తారుమారు చేయడమే కారణం
- కిమ్ చేష్టలతో సమస్యలు తలెత్తినట్లు పేర్కొన్న అధికారిక వర్గాలు

రెండు రోజులుగా ఉత్తర కొరియా చేస్తున్న పనుల వల్ల తమ విమాన సర్వీసులు, పశ్చిమ సముద్ర ప్రాంతంలో నడుస్తున్న ఓడల రవాణాలో సమస్యలు తలెత్తాయని, ఇకనైనా ఇలాంటి కవ్వింపు చర్యలు మానుకోవాలని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఉత్తర కొరియాకు హితవు పలికారు. దీనివల్ల ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది.



## సప్తవర్ణ శోభితం శ్రీవారి పుష్పయాగం

తిరుమల : పవిత్రమైన కార్తీకమాసంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. సువాసనలు వెదజల్లే 17 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామి, అమ్మవార్ల వైభవం మరింత ఇనుమడించింది. మధ్యాహ్నం 1 గంట్ నుంచి సాయంత్రం 5 గంటల వరకు పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను పట్టు వస్త్రా భరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ పుష్పకైంకర్యం చేశారు. చామంతి, సంపంగి, నూరు వరహాలు, రోజా, గన్నేరు, మల్లె, మొల్లలు, కనకాంబరం, తామర, కలువ, మొగలిరేకులు, మానసంపంగి పుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ పత్రాలతో స్వామి, అమ్మవార్లను అర్చించారు. ఈ సందర్భంగా వేదపండితులు రుగ్వేదం, శుక్లయజుర్వేదం, కృష్ణ యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలను పఠించారు. పుష్పాధిదేవుడు పుల్లుడు ఆవాహన : పుష్పాలకు అధిపతి అయిన దేవుడు పుల్లుడిని ఆవాహన చేసి 20 సార్లు వివిధ రకాల పుష్పాలతో అర్చించారు. ఉత్సవమూర్తుల నిలువెత్తు వరకు ఉండేలా పుష్ప నివేదన చేపట్టారు. పుష్పయాగానికి మొత్తం 9 టన్నుల పుష్పాలు, పత్రాలను దాతలు అందించారు.

ఉద్యానవన డెప్యూటీ డైరెక్టర్‌కు సన్మానం : శ్రీవారి పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించేందుకు దాతల నుంచి పుష్పాలు సేకరించేందుకు కృషి చేసిన టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులును ఆల్య అధికారులు శాలువతో ఘనంగా సన్మానించారు.

# పర్యాటక రంగంలో అద్భుత ఆవిష్కరణ సీ ప్లేన్

- రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీ ప్లేన్ పర్యాటకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- మార్చి నుంచి పర్యాటకులకు సీప్లేన్ అందుబాటులోకి తెస్తాం
- పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హోదా ఇచ్చాం
- శ్రీశైలం మాస్టర్ ప్లాన్ కొరకు మంత్రులతో కమిటీ
- శ్రీశైలం ప్రెస్ మీట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో సీ ప్లేన్ ప్రవేశపెట్టడం అద్భుతమైన ఆవిష్కరణ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం శ్రీశైలం పాతాళగంగ రోప్ వే ఎంట్రీ పాయింట్ వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... శ్రీశైలం ఇదోక దివ్య క్షేత్రం. పరమశివుని 12 జ్యోతిర్లింగాలలో శ్రీశైలం ఒకటి. ఈరోజు ఒక ముఖ్యమైన సీప్లేన్ కార్యక్రమం ఇక్కడ ప్రారంభించడం జరిగింది. ఇది చాలా అదృష్టంగా భావిస్తున్నా. ఇదొక వినూత్నమైన కార్యక్రమం. ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలం వరకు సీప్లేన్లో ప్రయాణం చేయడం అద్భుతంగా ఉంది. శ్రీశైలం దక్షిణ భారతదేశంలో ఈ ప్రముఖ దేవాలయాన్ని దక్షిణకాశీగా పిలుస్తారు మల్లికార్జునస్వామి భ్రమరాంబదేవి స్వయంభువులుగా కొలువై ఉన్నారని ప్రతి ఒక్కరి నమ్మకం విశ్వాసం. ఇక్కడ దర్శనం చేసుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి వస్తుంది. పరమ పవిత్రమైన విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో సీ ప్లేన్ ప్రారంభమై... మరొక దివ్య క్షేత్రం శ్రీశైలంలో దిగడం అదృష్టంగా భావిస్తున్నాం. ఒక మంచి ప్రదేశం ఒక అద్భుతమైన దృశ్యాలు చూస్తూ 40 నిమిషాల్లో విజయవాడ నుండి శ్రీశైలం చేరుకున్నాం. హెలికాప్టర్లు విమానాల్లో తిరిగిన దానికన్నా నాకు ఇది ఒక కొత్త అనుభూతి. శ్రీశైలం పుణ్యక్షేత్రం దర్శించుకునేందుకు.. సాధారణ రోజుల్లో ఒక 25 వేల మంది వస్తున్నారు. వీకెండ్స్ లో అయితే 70 వేల వరకు, ముఖ్యమైన రోజులలో 1.50 లక్షల మంది సందర్శకులు వస్తున్నారు. ఇక్కడ పర్యటకానికి చక్కటి వనరులున్నాయి. ట్రాఫిక్ జాము, రోడ్లు సరిగా లేని పరిస్థితి, రెండు మూడు రోజులు ఉండడానికి వసతి ఇబ్బందులు ఉన్న పరిస్థితి. వీటిని అధిగమించి ఒక దివ్య క్షేత్రంలో ఒక అనుకూలమైన ప్రదేశం ఇది. పర్యాటక రంగాన్ని ప్రమోట్ చేయాలి. తుమ్మల బైలు టైగర్ సఫారీ తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది. శ్రీశైలం అడవి ప్రాంతం వన్యప్రాణుల అభయారణ్యంలో ఉంది. ఇక్కడ పులులు, చిరుతపులులు ఇతర అడవి జంతువులు చాలా ఉన్నాయి. పర్యాటకులకు ఆసక్తి కలిగిస్తాయి. శ్రీశైలం డ్యాం నిండినప్పుడు నీరు వదిలితే పర్యాటక విహార యాత్రలో ఇదొక ఆహ్లాదకరమైన సన్నివేశం. దట్టమైన అడవుల మధ్యలో ఉన్న ఇష్టకామేశ్వరి అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక్కడ అక్కమహాదేవి గుహలు, చెంచుమహాలక్ష్మి గుడి, మ్యూజియం, సాక్షి గణపతి గుడి, శివాజీ గుడి లాంటి ఎన్నో క్షేత్రాలు కలిపి శ్రీశైలంలో పర్యాటకం, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయి. ఇలాంటి వాతావరణం మరెక్కడా దొరకదు. తిరుమల, శ్రీశైలం లాంటి పుణ్యక్షేత్రాలు ప్రశాంత వాతావరణంలో ప్రకృతి ఒడిలో జీవిత కాలాన్ని మరింత పెంపొందిస్తాయి. 2014-15 లో రూ. 47 కోట్లతో ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని ముందుకు వెళ్లాం. రథాలు తిరగడానికి రోడ్లు వెడల్పు చేసాం, రింగ్ రోడ్డు ఏర్పాటు చేశాం. రోప్ వే తీసుకొచ్చాం. కానీ గత ఐదు సంవత్సరాలు అభివృద్ధి సాగలేదు. దోర్నాలలో నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజల్వు ఉంది. అక్కడ జంగిల్ హోం కాటేజ్ లు అడ్వెంచర్ కార్యక్రమాలు ఎడ్యుకేషన్ నేచర్ పార్క్, కిడ్స్ పార్క్, మినీ జిమ్, ఆర్చరీ లాంటి అనేకమైన కార్యక్రమాలు ఉన్నాయి. ప్రకృతి పరంగా అనేక కార్యక్రమాలు చేయడానికి అనుకూలమైన ప్రదేశం ఇది. తుమ్మలబైలు నల్లమల జంగిల్ సఫారీ. తుమ్మలబయలు, రోళ్లమడుగు లోని జంగిల్, టైగర్ సఫారీ లాంటి నిర్మాణాలు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మరింత పర్యాటక, ఆధ్యాత్మిక శోభను అందిస్తామన్నారు. నల్లమల అభయరణ్యంలో ప్రకృతి ఒడిలో, వన్యప్రాణులను సంరక్షించుకుంటూ.. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం.

శ్రీశైలంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కమిటీ ఏర్పాటు చేస్తాం. మంత్రులు పవన్, ఆనం, దుర్గేశ్, జనార్ధన్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేస్తాం. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అటవీ, దేవాదాయ శాఖ సలహాలు తీసుకుని వీలైనంత త్వరగా నివేదిక తెప్పించుకొని ముందుకెళ్తాం. శ్రీశైలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా మంచి నివాస యోగ్యమైన ప్రాంతంగా, ఎడ్యుకేషన్ హబ్ గా.. అభివృద్ధి చేస్తాం. శ్రీశైలం తోపాటు.. 13వ శతాబ్దం నాటి గ్రాండ్ కెనాన్ ఆఫ్ ఇండియాగా ప్రపంచ ప్రసిద్ధి ప్రాంతం అయిన గండికోటను.. మరింత అభివృద్ధి చేస్తాం. ద్రావిడ ఇండో ఇస్లామిక్ పర్షియన్ వాస్తు కలలకు మారుపేరు అయిన గండికోటలో.. సాహస కార్యక్రమాలకు మంచి అవకాశాలు ఉన్నాయి. కేంద్ర పర్యాటక శాఖ సహకారంతో.. గండికోట పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. గండికోట ప్రపంచంలోనే టాప్ 10 లో ఉంది. గండికోటను అభివృద్ధి చేస్తే సుందర పర్యాటక ప్రాంతంగా మారుతుంది. గండికోటలో కూడా సీప్లేన్ కార్యకలాపాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీశైలం వరకు ఇవాళ సీప్లేన్ ట్రయల్ రన్ జరిగింది.. మార్చి నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తాం. కేంద్ర సహకారంతో సీప్లేన్ కార్యకలాపాలు విస్తృతం చేస్తాం. పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ ఇచ్చాం. గండికోట, శ్రీశైలం, లంబసింగి, ఋషికొండ, కాకినాడ, తిరుపతి.. ఇవన్నింటినీ కూడా కలుపుతూ టూరిజంను అభివృద్ధి చేయగలిగితే.. రాష్ట్రాన్ని టూరిజం పరంగా.. ప్రపంచానికే ఒక డెస్టినేషన్ గా తయారు చేయవచ్చు. రాబోయే రోజుల్లో పర్యాటకం కోసం మనం వేరే ప్రాంతాలకు పోవడం కాకుండా.. వేరే ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. రాష్ట్రాన్ని ఒక టూరిజం డెస్టినేషన్ గా తయారు చేస్తాం

నా జీవితంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా.. బాధ్యతలు చేపట్టడం జరిగింది. మొన్నటి వరకు రాష్ట్రలో జరిగిన పాలన కారణంగా రాష్ట్రంలో అన్ని శాఖలు, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. మొత్తంగా విధ్వంసం జరిగింది. బ్రాండ్ ఏపీ ఇమేజ్ దెబ్బతింది. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు గెలవాలని ఆశించాం. ప్రజలు గెలిచారు. మన ప్రభుత్వం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభం అయింది. అభివృద్ధి సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కళ్ళు. ఒకవైపు గతంలో జరిగిన నష్టాన్ని.. పూడుస్తూనే అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నాం. అభివృద్ధి చేస్తే సంపద వస్తుంది. సంపద సృష్టితో సంక్షేమం అమలు అవుతుంది. ప్రజలు ఇచ్చిన ఆక్సిజన్ తో.. వెంటిలేటర్ లపై నుండి కొలుకున్నాం.

ప్రస్తుతం రాష్ట్రములోని అన్ని రిజర్వాయర్లు 93 శాతం నీటిని నింపుకొని పుష్కలంగా ఉన్నాయి. నదుల అనుసంధానంతో రాష్ట్రంలో అన్ని రకాల వనరులను అభివృద్ధి చేయవచ్చు. పెన్నా గోదావరి వంశధార కలపాలని కృషి చేస్తున్నాం. పోలవరంలో 990 కోట్లతో మరల పార్లర్గా డయాఫ్రమ్ వాల్ కడుతున్నాం. రాయలసీమకు గోదావరి నీరు వస్తే పెద్ద మార్పు అవుతుంది. త్వరలోనే శుభవార్త చెబుతా. రాయలసీమకు ఉన్న వనరులు ఎక్కడా లేవు. సోలార్, విండ్, జల విద్యుత్ అభివృద్ధికి అవకాశం. కొప్పర్తి ఓర్వకల్లు పారిశ్రామిక వాడలతోపాటు డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా ప్రపంచానికే డ్రోన్ వినియోగము, పైలట్స్ ఇక్కడే తయారవుతారు. రాయలసీమలో ఇండస్ట్రీ పరంగా అన్ని రకాల వనరులున్నాయి. అందుకు తగ్గట్టు నీటి అవసరాలు కూడా ఉన్నాయి. నీటి అవసరాలను తీర్చేందుకు తగిన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. ప్రాధాన్యత క్రమంలో



ప్రణాళికా ప్రకారం రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. 1995 సీఎం అంటే.. ఎలా ఉంటాడో ఇపుడు చూపిస్తాం రాజకీయ ముసుగులో ఉన్న రౌడీలను వదలిపెట్టం. ఖబడ్దార్..! కొన్ని దుష్టశక్తులు.. వారి రాజకీయ స్వలాభం కోసం సోషల్ మీడియాను ఇష్టానుసారం వాడుతున్నారు. అలాంటి వారిని వదిలి పెట్టం. ఐదేళ్లుగా అభివృద్ధి ఆగిపోయింది. ఏపీ బ్రాండ్ ను దెబ్బతీశారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం. వైసీపీ నేతల కుటుంబ సభ్యుల మీద పోస్టులు పెట్టినా వదలం. ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదు. రౌడీయిజం చేస్తే సహించేది లేదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం. జగన్ కు తల్లి, చెల్లి అంటే గౌరవం లేదు. మాకు సభ్యత, సంస్కారం ఉన్నాయి. మృగాలను ఎలా నిలువరించాలో మాకు తెలుసు. నా దగ్గర రౌడీలు, గూండాలు ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే చర్యలు. రౌడీలు, ఆంబోతులను కట్టడి చేస్తాం. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. మా ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ ను ప్రభుత్వం పక్కాగా నిర్వహిస్తోంది. తప్పును తప్పుగా చూస్తాం, తప్పు చేసిన వాణ్ణి ఊరికే వదలమని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

ఈ పాత్రికేయుల సమావేశంలో... కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరుచరితారెడ్డి, జయ నాగేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సీ ప్లేన్ అద్భుతం

- పర్యాటకులకు మధురానుభూతిని కలిగించే సీప్లేన్లు త్వరలోనే మరిన్ని ప్రాంతాల్లో ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు
- టూరిజం సర్క్యూట్ల ద్వారా రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి చేస్తున్నం
- దేవాలయ దర్శనంతో పాటు ప్రకృతి సౌందర్యంలో ప్రయాణికుడు విహరించేలా ప్రణాళికలు
- పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

విజయవాడ: ఏకకాలంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని సమ్మిళితం చేసి ముందుకు నడిపిస్తున్నటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీర్తి కిరీటంలో సి ప్లేన్ ప్రారంభోత్సవ కార్యక్రమం మరో కలికితురాయి అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.. శనివారం ఉదయం విజయవాడలోని పున్నమి ఘాట్లో ఏర్పాటు చేసిన "సి ప్లేన్" డెమో ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు..విజయవాడ నుండి శ్రీశైలం వరకు ప్రారంభించిన సీప్లేన్ సర్వీస్ ల కార్యక్రమం దిగ్విజయంగా సాగింది.. సీ ప్లేన్ కార్యక్రమంతో పర్యాటక రంగంలో మరింత ముందుకు వెళ్తామన్నారు.. సిప్లేన్ పర్యాటకులకు మధురానుభూతిని కలిగిస్తుందని మంత్రి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సాంకేతిక విప్లవం తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న నిరంతర కృషీవలుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు.. పరిపాలన సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడు అని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సీ ప్లేన్ డెమో అద్భుతమైన ఆవిష్కరణ కార్యక్రమమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.. అధికారంలోకి వచ్చినటువంటి నాలుగు నెలల కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం అనేక సంస్కరణలు చేపడుతూ ఒక పక్కన పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ మరో పక్కన అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు పరుగులు తీయిస్తున్నారన్నారు..

**ఈ సందర్భంగా మంత్రి ఇంకా ఏమన్నారంటే ..**

ఇప్పటివరకు జలయానం, ఆకాశయానం చేశాం.. ఇవాళ కొత్తగా ద్విగుణీకృతమైన ఉత్సాహంతో జలంతో పాటు ఆకాశంలో వెళ్లటం ప్రారంభిస్తున్నాం.. జల మార్గం ద్వారా ఆకాశమార్గంలో పయనించే సీప్లేన్ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవటం సంతోషంగా ఉంది . ఒక పక్కన విమానయాన శాఖకి, మరోపక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ కి కూడా చాలా గర్వకారణమైనటువంటి అంశంగా భావిస్తున్నాం. 974 కిలోమీటర్ల పొడవునా సముద్ర తీరం ఉన్నటువంటి అద్భుతమైనటువంటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం..అదేవిధంగా కృష్ణా, గోదావరి, పెన్నా లాంటి సజీవనదులున్న ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్.. అంతేగాక అద్భుతమైన అటవీ సంపద, ప్రకృతి సోయగాలకు చిరునామాగా నిలిచే అరకు వ్యాలీ లాంటి ప్రాంతాలు.. ఇలా చూసుకుంటే పర్యాటక రంగానికి కావలసిన అన్ని రకాల హంగులున్నటువంటి ఏకైక ప్రాంతం మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే..


గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగాన్ని సమూలంగా నాశనం చేసిన దుర్మార్గ ప్రభుత్వాన్ని చూసాం.. పర్యాటక రంగాన్ని పట్టాలెక్కించేందుకు, పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, అద్భుతమైన ప్రగతిని చూపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారు. కేంద్రం తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం తో రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తాం..

సీ ప్లేన్ కార్యక్రమాన్ని సుస్థిరంగా కొనసాగించేందుకు , వయబుల్ చేసుకునేందుకు రాబోయే రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేస్తాం . అరకు వ్యాలీ, శ్రీశైలం, తిరుపతి, నది తీర సమీపంలోని రాజమహేంద్రవరం, కోనసీమ లాంటి ప్రాంతాల్లో నీటి మీద ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తాం.ఆ చుట్టుపక్కల ఉండే పచ్చని పర్యాటకాన్ని పర్యాటకులు అనుభూతి చెందేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.టూరిజం సర్క్యూట్ల ఏర్పాట్ల ద్వారా పర్యాటకుడు రెండు మూడు రోజులు పర్యాటక ప్రాంతాల్లో గడిపేలా ప్రణాళికలు తయారు చేశాం. దేవాలయ దర్శనం తో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రకృతి సౌందర్యాన్ని కూడా పర్యాటకుడు విహరించేలా సమగ్ర ప్రణాళిక తయారు చేస్తున్నాం అని మంత్రి అన్నారు. తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రగతిని చూపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తుండటం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన ఈ కార్యక్రమం పదికాలాలపాటు నిలబడాలని కోరుకుంటున్నానని మంత్రి ఆకాంక్షించారు. నీవు నేను మనం..మనం మనం జనం ..జనం జనం ప్రభంజనం ఈ కూటమి ప్రభుత్వం వెనకాల నిలబడిందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు...

కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని , రోడ్లు మరియు భవనాల శాఖ మాత్యులు బీసీ జనార్దన్ రెడ్డి, ఐ అండ్ ఐ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సెక్రెటరీ సురేష్ కుమార్ , టూరిజం శాఖ సెక్రెటరీ వినయ్ చంద్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, విమానయాన శాఖకు సంబంధించిన అధికారులు, ఔత్సాహికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాల సమయంలో పోలీసులు బాధ్యతగా వ్యవహరించండి

- కాకినాడ జిల్లా రోడ్డు ప్రమాద ఘటనలో ఇద్దరు విద్యార్థులు చనిపోతే పోలీసుల తీరు బాధితులకు మనస్తాపం కలిగించింది
- ఇంతటి బాధలోనూ రేవంత్ తల్లిదండ్రులు అవయవదానం చేయడం కదిలించింది
- మృతుల కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శ
- పోలీసుల తరపున ఆ కుటుంబాలకు క్షమాపణ
- సొంత ట్రస్ట్ నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో బాధ్యతగా ప్రవర్తించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. పోలీసులు బాధ్యతగా పని చేయకపోతే వారు చేసిన తప్పులు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తాయన్నారు. ఇటీవల కాకినాడ జిల్లా తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, ఈ వ్యవహారంలో పోలీసులు ప్రవర్తించిన తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితుల తల్లిదండ్రులను పోలీసులు వ్యవహరించిన తీరు ఆ కుటుంబాలకు తీవ్ర మనస్తాపానికి గురి చేసిందని తెలిపారు. శనివారం మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో ఇటీవల తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భీమవరం ప్రాంతానికి చెందిన పోలిశెట్టి రేవంత్ శ్రీమురహరి, విజయవాడకు చెందిన నాదెండ్ల నిరంజన్ ల కుటుంబ సభ్యులను పవన్ కళ్యాణ్ గారు పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకుని చలించిపోయారు.

మృతుల కుటుంబాలకు తన ట్రస్ట్ పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన విషయం బాధించింది. ప్రమాదంపై ఫిర్యాదు చేసేందుకు వారి తల్లిదండ్రులు సమీపంలోని పోలీస్ స్టేషన్ కి వెళ్లగా అక్కడ అధికారులు ప్రవర్తించిన తీరు సరిగా లేదని తెలిసింది. కనీసం సమాధానం చెప్పకపోగా పోలీసులు మాట్లాడిన తీరు బాగాలేదు. రోడ్డు ప్రమాదంలో బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధ తీవ్రమైనది. అంతటి కష్టాన్ని దిగమింగుకున్నారు. ఇద్దరు విద్యార్థుల్లో శ్రీ రేవంత్ బ్రెయిన్ డెడ్ అయితే... ఆయన తల్లిదండ్రులు అవయవదానం చేయడం నన్ను కదిలించింది. అయితే పోలీసులు ప్రమాదానికి కారణం అయిన డ్రైవర్ పై ఎలాంటి కేసులు పెట్టలేదని తెలిసింది. కారులో ప్రయాణిస్తున్న వైద్యుడు కూడా బాధ్యతగా వ్యవహరించకపోవడం దారుణం. కేసుల భయాలు కంటే రోడ్డు ప్రమాద సమయాల్లో తక్షణ సాయం అవసరం రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని తక్షణం ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఘటనా స్థలిలో ఉన్నవారిపై ఉంటుంది. కేసుల భయాల నుంచి బయటకు రావాలి. పోలీసులు ఉన్నతాధికారులు ఈ అంశం మీద అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి. క్షతగాత్రులకు తక్షణం వైద్యం అందితే ప్రాణాలు దక్కే అవకాశం ఉంటుంది. కాకినాడ జిల్లాలో రోడ్డు ప్రమాద ఘటనలో పోలీసులు ప్రవర్తించిన తీరు పట్ల నేను క్షమాపణలు చెబుతున్నాను అన్నారు.

## పవన్ కళ్యాణ్‌తో డీజీపీ భేటీ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తో రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో వీరిద్దరూ పలు విషయాలపై చర్చించుకున్నారు. ఇటీవల రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడి ఘటనలు అలాగే సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులపై కూటమి ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న నేరాలు, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, అరెస్టులపై డిప్యూటీ సీఎం పవన్‌తో చర్చించినట్లు సమాచారం. గతంలో సామాజిక మాధ్యమాల్లో వైఎస్సార్సీపీ నేతల పోస్టులపై చర్యలు తీసుకోవడంలో పోలీసుల తీరుని పవన్ కల్యాణ్ తప్పుబట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్‌తో డీజీపీ ద్వారకా తిరుమలరావు సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

## 11న ఏపీ కేబినెట్ భేటీ



అమరావతి : నవంబర్ 11న ఏపీ కేబినెట్ సమావేశం ) జరగనుంది. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ మంత్రివండలి ప్రత్యేక సమావేశం కానుంది. ఏపీ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్లో ఈ సమావేశం జరగనున్నట్టు తెలుస్తోంది. ఈ భేటీలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ప్ తిపాదనలకు కేబినెట్ ఆమోద ముద్ర వేయనుంది. కాగా కేబినెట్ ఆమోదించిన బడ్జెట్ ను మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ ప్రతిపాదనలను, అంశాలను మంత్రి కేశవ్ గవర్నర్ కు వివరించారు.

## వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పై కేసు నమోదు



అమరావతిః వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పై పోలీసులు కేసు నమోదైంది. తాటిపర్తి చంద్రశేఖర్ ఎక్స్‌లో చేసిన పోస్టుకు సంబంధించి టీడీపీ నేత ఫిర్యాదు మేరకు యర్రగొండపాలెం పోలీసులు కేసు చేశారు. వివరాలు.. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లను విమర్శిస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేస్తుంటారు. అయితే ఈ క్రమంలోనే సర్కారు వారి పేకాట అంటూ గతంలో ఒక పోస్టు చేశారు. మంత్రి లోకేష్ పేకాట క్లబ్‌ల నుంచి కమిషన్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సర్కారు వారి పేకాట.. రాష్ట్రంలోని పేకాట క్లబ్‌ల నుంచి వారం వారం కమిషన్ వసూలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుమారుడు మంత్రి నారా లోకేష్. విద్యాశాఖ మంత్రిగా ఉంటూ పేకాట ఆడేలా మౌలిక, సాంఘిక వసతులు ఏర్పాటు చేయడం ధర్మమా లోకేష్ అని తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్ర ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 18న తాటిపర్తి చంద్రశేఖర్ ఈ ట్వీట్ చేయగా.. ఏపీ పోలీసులు స్పందించారు. మంత్రి లోకేష్‌పై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని కోరారు. ఈ ఆరోపణలు నిరాధరమైనవి అయితే తదుపరి విచారణ ఉంటుందని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్‌పై చేసిన ఆరోపణకు సంబంధించి మీ వద్ద ఏవైనా ఆధారాలు ఉంటే దయచేసి షేర్ చేయండి. తగిన చర్యలు తీసుకుంటాం. ఈ ఆరోపణలు నిరాధారమైనవి..ముఖ్యమంత్రి, మంత్రిపరువు తీయడానికి చేసినట్లయితే, తదుపరి విచారణ కోసం దయచేసి మీ వివరాలను పంచుకోండి అని ఏపీ పోలీసులు పేర్కొన్నారు. అయితే లోకేష్‌పై ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నిరాధరమైన ఆరోపణలు చేశారని టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, లోకేష్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే టీడీపీ నేతల ఫిర్యాదు మేరకు యర్రగొండపాలెం పోలీసులు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు నోటీసులు పంపినట్టుగా తెలుస్తోంది. ఆ తర్వాత ఆయనపై కేసు నమోదు చేశారు.

## తిరుపతి ప్రత్యేక రాష్ట్రం కోసం పిటిషన్

### సుప్రీంకోర్టు తిరస్కరణ



న్యూఢిల్లీః ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిని ప్రత్యేక రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ.పాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేవలం 700 మందికిపైగా ఉన్న ప్రజల కోసం వాటికన్ సిటీ దేశంగా ఉందంటూ ఉదాహరణ చూపుతూ.. అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న తిరుపతిని కూడా ఒక ప్రత్యేక రాష్ట్రంగా గుర్తించాలని పిటిషన్‌లో కేఏ.పాల్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టతను కాపాడేందుకే ఈ పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు. పిటిషన్‌ను వ్యక్తిగతంగా కేఏ.పాల్ వాదించారు. అయినా కూడా సుప్రీం ధర్మాసనం పిటిషన్ కొట్టేసింది. తిరుపతిని ప్రత్యేక రాష్ట్రం చేస్తే.. దేశంలో ఉన్న ఇతర దేవాలయాల కోసం కూడా ఒక్కో రాష్ట్రాన్ని కేటాయించాల్సి ఉంటుందని.. జగన్నాథ్ పూరి కోసం, కేదార్‌నాథ్ కోసం, బద్రీనాథ్ కోసం, మదురై దేవాలయం కోసం, రామేశ్వరం దేవాలయం కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలి. అని డిమాండ్ వస్తుందని జస్టిస్ బీఆర్ గవాయ్, కేవీ. విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఒక్కో దేవాలయం కోసం రాష్ట్రంగా పరిగణించడం కుదరదని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను కొట్టేసింది. అలాగే తిరుపతి లడ్డూ వివాదంపై దాఖలైన పిటిషన్‌ను కూడా శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), సీబీఐ వ్యతిరేకంగా ఆయన పిటిషన్ వేశారు. సిట్ నివేదిక టైమ్‌లైన్‌కు సంబంధించి ఎలాంటి ఆదేశాలు ఇవ్వడానికి కూడా కోర్టు నిరాకరించింది.

## ఏపీలో మూడు రోజులపాటు వర్షాలు

అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో రానున్న 36 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 2 రోజుల్లో పశ్చిమ దిశగా తమిళనాడు, శ్రీలంక తీరాల మీదుగా ఈ ఆవర్తనం కొనసాతుందని పేర్కొంది.

## పోలీసుల తీరుపై అసహనం

అమరావతిః పోలీసుల నిర్లక్ష్య ధోరణిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. రోడ్డు ప్రమాదాల్లో పోలీసుల తీరుపై పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమయానికి బాధితులకు సహాయం అందించకపోతే వారు విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. పోలీసులు బాధ్యతగా పనిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. కాకినాడలో జరిగిన ప్రమాదంలోని మృతుల కుటుంబాలను శనివారం పవన్ కళ్యాణ్ పరామర్శించారు. ఈ ప్రమాదంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాధిత కుటుంబాలు పవన్ దగ్గర కన్నీళ్ళు పెట్టుకున్నారు. కాగా మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని పవన్ కళ్యాణ్ అందించారు.

సూర్య
విజయవాడ
శనివారం
10 నవంబర్ 2024



సంపాదకీయం
suryaeditpage@gmail.com

కరువులు దేశాభివృద్ధికి అడ్డంకిగా నిలుస్తున్నాయి. అడవుల నిర్మూలన, కరువు, వాతావరణం ప్రతికూలతలు, మానవుని చర్యల వలన సారవంతమైన భూమి బంజరుభూమి అంటే ఏ పంటలూ పండడానికి వీలు లేకుండా ఏడారులుగా తయారవుతున్నాయి. ఏదైనా ప్రాంతంలో ఎక్కువ కాలం వర్షాలు కుర వక పండవలసిన పంటలు పండకపోతే దానిని కరువు అంటారు. ఏ ప్రాంతంలోనైనా సగటు వార్షిక వర్షపాతం 25 శాతం కంటే తక్కువగా ఉంటే ఆ ప్రాంతంలో కరువు స్థితిలో ఉన్నట్లుగా భారత వాతావరణ శాఖ చెపుతుంది. సగటున భారతదేశం 118 సెం.మీ వార్షిక వర్షపాతాన్ని పొందుతుంది. సగటు స్థాయి కంటే 25 నుండి 50% మధ్య వర్షపాతం ఉంటే మితమైన కరువు, సగటు కంటే 50% ఎక్కువ వర్షపాతం తగ్గినప్పుడు తీవ్రమైన కరువు ఏర్పడుతుంది. చాలా కాలం పాటు తగినంత వర్షపాతం లేనప్పుడు వాతావరణ కరువు, నేలలో తేమ, వర్షపాతం లేనప్పుడు వ్యవసాయ కరువు, సరస్సులు, జలాశయాలు, వివిధ రిజర్వాయర్‌లు లేదా నిల్వలలో ఉండవలసిన నీటి మట్టం కంటే దిగువకు పడిపోయినప్పుడు,నీటి కొరత వల్ల జల కరువు, తగినంత నీటి సరఫరా లేని కారణంగా సహజ పర్యావరణ వ్యవస్థ యొక్క ఉత్పాదకత తక్కువగా ఉన్నట్లయితే పర్యావరణ కరువులు ఏర్పడతాయి. స్వాతంత్ర్యం తరువాత మనదేశం 1965-67, 1972-73, 1979-80, 1985 - 88 సంవత్సరాలలో పెద్ద కరువులను ఎదుర్కొంది. . ఎడారికరణ

## కరువును తరమడం ఎలా ?

కరువు రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. మనదేశంలో అల్పపీడనాలు లేకపోవడం, బలహీన రుతుపవనాలు, సగటు కంటే తక్కువ వర్షపాతం, ముందస్తు రుతుపవనాల ఉపసంహరణ లేదా ఆలస్యంగా రుతుపవనాల ప్రారంభం, రుతుపవనాలలో సుదీర్ఘ విరామాలు లాంటి వాతావరణ కారణాలు కరువుకు కారణమవుతున్నాయి. వాతావరణం లో వచ్చిన ఆకస్మిక మార్పులు, పశువులకు ఇతరజంతువులకు మేత కొరకు ఎక్కువ పచ్చికను వినియోగించడం, అటవీ నిర్మూలన, సహజ వృక్ష సంపదను దుర్వినియోగపరచడం, ఒకే పంటను దీర్ఘకాలికంగా పడించడం వంటివి ఎడారికరణ, కరువులుకు కారకాలుగా ఉంటుంటున్నాయి. ఐక్యరాజ్యసమితి సమాచారం మేరకు ప్రపంచ వ్యాప్తంగా 2000 సంవత్సరం నుండి కరువులు 29 శాతం పెరిగాయి. 230 కోట్ల మందికి త్రాగడానికి మంచి నీరు లేదు. ఇవే పరిస్థితులు కొనసాగితే 2040 సం. నాటికి 25 శాతం పిల్లలు నీటి కొరతను ఎదుర్కొంటారు. 2050 సం. నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం కరువుకు లోనవుతారు. ఇక మన దేశ విషయానికొస్తే వ్యవసాయం ఎక్కువగా రుతుపవనాల వర్షపాతంపై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ యోగ్యమైన భూమిలో దాదాపు మూడింట రెండు వంతులు వర్షాధారం పైనే ఆధారపడి ఉంది. మొత్తం భౌగోలిక ప్రాంతం 32.872 కోట్ల హెక్టార్లలో 29.7 శాతం అంటే సుమారు 9.785 కోట్లు హెక్టార్లవిస్తీర్ణం భూక్షీణతకు గురైంది. మొత్తం విస్తీర్ణంలో 16 శాతం, జనాభాలో 12 శాతం మంది కరువు బారిన పడుతున్నారు. మొత్తం సగటు కరువు పీడిత ప్రాంతం 10 లక్షల చదరపు కి.మీ లేదా దేశంలోని మొత్తం భూభాగంలో మూడింట ఒక వంతుగా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. నీతి అయోగ్ ప్రకారం ప్రతీ సంవత్సరం 1.2 కోట్ల హెక్టార్ల విస్తీర్ణం కరువు ఎడారి కారణంగా నష్టపోతున్నాయి. ఇక్కడ 2 కోట్ల టన్నుల ధాన్యం పండించవచ్చు. రాజస్థాన్ లో 2.123 కోట్ల హెక్టార్ల ఎడారి భూమి ఉండగా మహారాష్ట్ర, గుజరాత్ లో వరుసగా 1.43 కోట్ల హెక్టార్లు, 10.2 లక్షల హెక్టార్ల క్షీణించిన భూమి ఉంది. ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ నివేదిక ప్రకారం భారత్‌లో 90 శాతం రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించింది. దీంతో వ్యవసాయ రంగం కుదేలైపోతోంది. భారత్‌లో మొత్తం 29 రాష్ట్రాలకుగాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం బాగా పెరిగింది. రాజస్థాన్, ఢిల్లీ, గోవా, మహారాష్ట్ర, జారండ్, నాగాలాండ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో రోజురోజుకీ సారవంతమైన భూములు తగ్గిపోతున్నాయి. మిజోరంలో లంగ్లే ప్రాంతంలో అధికంగా నేల పెళుసుబారుతుంది. 2003 నుండి 2011మధ్యలో అత్యధికంగా18 లక్షలహెక్టార్ల భూమి ఎందుకూ పనికి రాకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్‌లో 14.35 శాతం, తెలంగాణలో 31.40 శాతం భూములు నిరుపయోగంగా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికంగా ఎడారీకరణ జరుగుతోంది. ఈ కరువుల వలన వృక్ష సంపద నాశనం అవుతుంది. నేలకోతకు గురవుతుంది. నేల వంధ్యత్వంకి లోనవుతుంది. నీరు కలుషితం అవుతుంది. కొన్నిరకాల జాతులు నశించి జీవవైవిధ్యం దెబ్బవుతుంది. ఈ కరువుకు సమాజంలోని బలహీన వర్గాలు ఎక్కువగా ప్రభావితం అవుతారు. పేదరికం పెరుగుతుంది. కరువు ఫలితంగా సాగు విస్తీర్ణం తగ్గి వ్యవసాయోత్పత్తి తగ్గుతుంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. వ్యవసాయ కార్మికులకు ఉపాధి తగ్గుతుంది. తాగునీరు, పశుగ్రాసం, ఆహార కొరత ఏర్పడుతుంది. ఇది దేశ జిడిపి మీద ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి కారణమవుతుంది. అక్కడ ప్రజలు పోషకాహార లోపానికి గురవుతారు. ప్రజలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోతారు. ఆహార భద్రత సమస్యలు ఏర్పడతాయి. దేశ ఆర్థికాభివృద్ధి జరుగదు.నదులను అనుసంధానం చేయాలి. మరిన్ని రిజర్వాయర్లు, ఆనకట్టల నిర్మాణానికి రూపకల్పన జరగాలి. కరువు నిరోధక పంటలను ప్రోత్సహించాలి. అడవులను కాపాడుకోవాలి. వృక్షాలను పెంచడం, పచ్చదనం పెంపు చేయాలి. వర్షపు నీటి సంరక్షణ భాగంగా వర్షంనీరు నదులు సముద్రాలలో కలసిపోకుండా చెక్ డ్యామ్ లను నిర్మించాలి. నేల స్థిరీకరణ కోసం షెల్టర్ బెల్టులను , ఉద్యానవనాలను ఉపయోగించాలి. వుడ్‌లాట్ అనేది చెట్ల యొక్క చిన్న ప్రాంతం. వుడ్‌లాట్‌లు నేల కోతను నిరోధించడంలో స్థానిక వాతావరణాన్ని మెరుగుపరచడంలోను, గాలిని శుద్ధి చేయడంలో కూడా సహాయపడతాయి. భూసార పరిరక్షణ, జీవ వైవిధ్యం పెంపుతో పాటుగా వ్యవసాయ భూములలో గృహాలు, పెద్ద పెద్ద భవనాలు నిర్మాణాలు చేయకూడదు. పరిమితికి మించి వ్యవసాయ బోర్లు త్రవ్వగూడదు. అలాగే గృహాలలో మంచి నీటి బోర్లను అవసరానికి మాత్రమే వేయాలి. మన దేశంలో ఇప్పటికే కమాండ్ ఏరియా డెవలెప్మెంట్, ఇంటిగ్రేటెడ్ వాటర్ షెడ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం , జాతీయ కార్యాచరణ కార్యక్రమం లాంటివి అమలులో ఉన్నాయి.

# ప్రజాస్వామ్యం,రాజ్యాంగం ఇప్పుడు గుర్తు వచ్చాయా?

- తమ పాలనలో అణగదొక్కి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారా?
- ప్రజాస్వామ్యాన్నిపాతరేసిన పెద్ద నియంతలు వీళ్లు
- రక్తంతో చట్టాలను రాసి ప్రజలను హింసించిన నేర చరిత్ర డ్రాకోది
- రాక్షసులే నయం అనుకొనే విధంగా పాలన
- గత ఐదేళ్లు రాష్ట్రంలో రావణ కాష్టం రగిలించింది ఎవరు?

నీరుకొండ ప్రసాద్
9849625610




రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూనీ అయిందని,చీకటి రోజులు వచ్చాయని, ప్రశ్నించే గొంతులు లేకుండా అణగ తొక్కుతున్నారని,ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకుఅన్యాయంగా కేసులు పెడుతున్నారని ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఏడుపు మొదలు పెట్టారు.ప్రజాస్వామ్య హంతకుడు జగన్ రెడ్డే. హిట్లర్, ఒక ముస్సోలిని,ఈడీ అమీన్, కిమ్ ఆలోచనల ప్రతి రూపమే జగన్ రెడ్డి, అహంకారంతో,ఫ్యూడలిస్టు స్వభావంతో పరిపాలన సాగించారు. ఒక రాజకీయ పిశాచి జగన్.అధికారం కోసం ఏమైనా చేసే ఔరంగజేబ్. ప్రజాస్వామ్యాన్నిపాతరేసిన పెద్ద నియంత జగన్.ప్రజాస్వామ్యంలో జగన్ వంటి దుర్మార్గపు రాజకీయ నాయకుడిని ప్రజలు చూచి వుండరు. అధి కారం కోసం వికృత ఆలోచనలు,శవాలు, అబద్ధాలే పునాదిగా జగన్ రాజకీయాలు చేస్తున్నారు.అత్యంత క్రూరుడుగా పేరుమోసిన గ్రీస్ రాజు డ్రాకోనియన్ ను మించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచక,అకృత్యాల పాలన సాగించారు. సిరాతో రాసే చట్టాలను రక్తంతో రాసి ప్రజలను హింసించిన నేర చరిత్ర డ్రాకోది. జగన్ రెడ్డి అంతకు మించిన నరహంతక పాలన సాగించారు.జగన్ పాలనలోఆంధ్రప్రదేశ్ లో, చట్టాలు. లా-అండ్ ఆర్డర్ నిర్వీర్యం అయ్యాయి,ప్రజాసామ్యం ,రాజ్యాంగం,విలువల తో నాకు సంభందం లేదు.నేను చేసిందే చట్టం,నేను చెప్పిందే రాజ్యాంగం అన్న విధంగా నిరంకుశంగా వ్యవహరించారు,రాజ్యాంగం అయినా,ప్రజాస్వామ్యం అయినా, న్యాయవ్యవస్థ అయినా,మీడియా అయినా,ప్రతిపక్షాలు అయినా,ప్రజలయినా మా వెనక నడవాల్సిందే.మాకునచ్చిన విధంగా వ్యవ హరించక పోయినా,మాకు అనుకూలంగా తీర్పులు రాకపోయినా సహించేది లేదు అన్న విధంగా వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ప్రజాస్వామ్యం,రాజ్యాంగం అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు.

ప్రజాస్వామ్యం అన్న పదం జగన్ నోటివెంట తప్ప ఆచరణలో ఎక్కడా కనపడలేదు. రాజ్యాంగ వ్యతిరేక, చట్ట వ్యతిరేక, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో ప్రజాస్వామ్య వ్యవస్థనే పాతరేశారు.ఐదేళ్లు రాష్ట్రం రావణ కాష్టంలా రగిలింది.దళితులకు, బీసీలకు,మైనార్టీలకు,మహిళలకు, నిద్రకరువైన పాలన, ప్రజాస్వామ్యానికి శిలువ వేసిన పాలన, రాక్షసులే నయం అనుకొనే విధంగా పాలన సాగింది.రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నవారు 21 వ శతాబ్దంలో వున్నామా ?ఆటవిక యుగంలో వున్నామా? కిరాతక పాలనలో వున్నామా?అని ఆందోళన చెందారు ప్రజలు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీలు,మైనార్టీలపై,మహిళలపైదాడులు పెరిగిపోయాయి. సామూహిక హత్యలు,సామూహిక హత్యాచారాలు,మహిళలకు రక్షణ లేదు,వారిపై దాడులు జరగని రోజు లేదు,మాయ చట్టాలు తెచ్చి మహిళలకు రక్షణ కల్పిస్తున్నట్లు మహిళలను మభ్యపెట్టారు. శిరోముండనాలు, హత్యా యత్నాలు, అక్రమ కేసులు,గృహనిర్భంధాలు,కక్ష సాధింపులతో జర్మనీలోనాజీల దురాగతాలను కళ్ళకు కట్టింది జగన్ పాలన.జాతీయ నేరగణాంకాల సంస్థ లెక్కల ప్రకారం దళితులు,బీసీలు,మహిళలు పై దాడులు పెరిగాయి వారు బిక్కు ,బిక్కు మంటూ బతకాల్సిన పరిస్థితి. ఇండియన్స్ ఫీనల్ కోడ్ ఐపిసిని వైసిపి ఫీనల్ కోడ్ గా మార్చారు. దళిత యువకులకు పోలీసు స్టేషన్లలో శిరోముండనాలు చేశారు.. రాజధానికి భూములిచ్చిన ఎస్సీ రైతులకు సంకెళ్లు వెయ్యడం వంటి చర్యలతో అరాచక,అనాగరిక పాలన సాగించారు. ఎస్సీ,ఎస్టీ ల హక్కుల పరిరక్షణ కోసం వున్న చట్టం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్టును దుర్వినియోగం చేశారు.ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎస్సీల పైనే పెట్టించే కొత్త సంస్కృతికి శ్రీకారం చుట్టారు. న్యాయ వ్యవస్థకు పక్షపాతం అంటగట్టి తన తప్పులను,వైఫల్యాలను సమర్థించుకున్నారు.తానూ పులు కడిగిన ముత్యంలా భావిస్తూ న్యాయ మూర్తుల పై దాడికి దిగారు. తాము అనుకున్నట్లు తీర్పులు రాకపోతే న్యాయ మూర్తులను, దూషించడం,దురుద్దేశాలు ఆపాదించడం వంటి చర్యలు పతాక స్థాయికి చేరాయి జగన్ పాలనలో విమర్శించే వారిపై పోలీసులు కేసులు పెట్టి వేధించడం వంటి చర్యలతో రాజ్యాంగం ప్రసాదించిన హక్కును కాలరాశారు.ప్రశ్నిస్తే సంకెళ్లు,ఎదురు తిరిగితే జైళ్ళు అన్న విధంగా వ్యవహరించారు.శాంతియుతంగా ప్రదర్శనలు ,నిరసనలు జరిపే ప్రాథమిక హక్కు రాజకీయ పార్టీలకు,ప్రజలకు ఉంది. హింసకు తావులేకుండా వారి హక్కును వినియోగించుకునేలా పోలీసులు తోడ్పడాల్సి ఉంది. కానీ నిరంకుశంగా వ్యవహరించి వారి హక్కును కాలరాసేలా నాయకులను అక్రమ గృహ నిర్భంధాల తో శాంతియుత ప్రదర్శనలు అడ్డుకొని ప్రాథమిక హక్కులనుకాలరాశారు.ప్రజలకు దన్నుగానిలుస్తున్నవారిపై పోలీసులు దమనకాండ సాగించారు. ప్రజాస్వామ్య,రాజ్యాంగ,మానవీయ విలువలకు ప్రాధాన్యత లేకుండా చేశారు. పత్రికలకు ప్రకటనలు ఇవ్వడంలోను పక్ష పాతంతో, స్వార్ధంతో వ్యవహరించారు .అటు రాజకీయ ప్రయోజనాల కోసం,ఇటు ఆర్థిక ప్రయోజనాలకోసం సొంత పత్రికకు,చానల్ కు 70 శాతం ప్రకటనలు ఇచ్చి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు.ఇతర మీడియా సంస్థలను నిర్వీర్యం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ప్రకటనలు ఇతర పత్రికలకు నిలిపివేశారు. పత్రికా ప్రకటనలు ద్వారా ప్రజాధనాన్ని సొంత మీడియాకు దోచి పెట్టారు. సులన్నీ తప్పులనడానికి ప్రజలముందే సాక్ష్యాలున్నాయి. పోలీసులను అడ్డగోలుగా ఉపయోగించి 3,000కు పైగా ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టారు. 2560 మందికి పైగా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. గతంలో చంద్రబాబుపై ఒక్క బాబ్లీ కేసు మాత్రమే ఉండేది. జగన్ హయాంలో 17 కేసులు పెట్టారు. పవన్ కల్యాణ్‌పై 7 కేసులు పెట్టారు. జేసీ ప్రభాకర్ రెడ్డిపై 66 కేసులు పెట్టారు.సంగం డెయిరీలో అక్రమాలు జరిగాయని ధూళిపాళ్ల నరేంద్రను జైల్లో పెట్టారు. అక్రమ కేసు పెట్టి కొల్లు రవీంద్రను 50 రోజులకు పైగా జైలు లో పెట్టారు. పులివెందులలో పోటీ చేసిన బీటెక్ రవిని ఏ కారణం చెప్పకుండా జైల్లో పెట్టారు. అధికారులపై దాడి చేశారంటూ కూన రవికుమార్‌పై కేసులు నమోదు చేశారు. ఫర్నిచర్ దుర్వినియోగం చేశారంటూ మాజీ స్పీకరు కోడెల శివప్రసాదరావుపై 18 కేసులు పెట్టారు.ఆ అవమానం తట్టుకోలేక ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ప్రస్తుత హోం మంత్రి, టీడీపీలోని ఎస్సీ నాయకురాలు వంగలపూడి అనితపై అప్పట్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. ఇప్పటి స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై అప్పట్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు అత్యాచారయత్నం కేసు పెట్టారు.

అప్పటి ఎంపీ రఘురామకృష్ణరాజును లాకప్ లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు. ఎంపీ అయిఉండి కూడా, ఐదేళ్ల పాటు సొంత నియోజకవర్గంలోకి రాలేని భయానకవాతావరణం సృష్టించారు. అమరా వతిలోని రైతులను, మహిళలను కనీసం మనుషులుగా కూడా చూడలేదు. కేసులు, అరెస్టులు, సోషల్ మీడియాలో బూతులతో వారిని చిత్రహింసలు పెట్టారు. రాజకీయ ప్రేరణలతో పెట్టిన కేసులే ఇవన్నీ. నోరెత్తాలంటే భయపడాలన్న నియంతృత్వ పోకడలతో జగన్ పెట్టిన అక్రమ కేసులను చంద్రబాబును స్కిల్ డెవల్‌పమెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేశారు. బాబు అరెస్టు జరిగిన తర్వాత ఎనిమిది నెలల పాటు వైసీపీనే అధికారంలో ఉంది. కానీ, ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారు.రాష్ట్రంలో చట్ట బద్ధ పాలనకు సమాది కట్టి పోలీస్ రాజ్యం స్థాపించారు.గతంలో ఏ ప్రభుత్వం ఈ విధంగా నిరంకుశంగా ,అప్రజాస్వామిక రీతిలో పరిపాలించలేదు. పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్నతీరుపై హైకోర్టు తీవ్ర మైన వ్యాఖ్యలు చేసింది. ప్రజల హక్కులను,స్వేచ్ఛను కాపాడటానికి పోలీసులు వున్నారు తప్ప పొలిటికల్ బాస్ లు చెప్పినట్లు వ్యవహరించడానికి కాదని,పోలీసు అధికారులను నియంత్రించలేక పోతే డిజిపి రాజీనామా చేయాలని హైకోర్టు వ్యాఖ్యానించింది.రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు అవుతుందా అనిహైకోర్టు పదే,పదే ప్రశ్నించడం అంటే రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్తితి ఎంత దారుణంగా వుందో అర్థం అవుతుంది. మూర ంగా మా పరిపాలనా,మా ఇష్టం అన్న విధంగా వ్యవహరించి ఆంధ్రప్రదేశ్ ని అగాధంలోకి నేట్టారు. ఈ విధంగా అనేక ఉల్లంఘనలకు పాల్పడటమే కాకుండా అధికారాన్నిదుర్వినియోగం చేశారు.ప్రజాస్వామ్యంలో పాటించవలసిన కనీస సూత్రాలను,రాజ్యాంగబద్ధ పాలనను విస్మరించించి నియంతలా తాను అనుకొన్నవన్నీ చెయ్యడమే కాకుండా అపురూపంగా చూసుకోవాల్సిన విలువలను,వ్యవస్థలను, పౌరహక్కులను, భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాసి రాష్ట్రంలో అరాచకానికి.అశాంతి కి తెరతీసిన జగన్ రెడ్డి నేడు రాజ్యాంగం ,ప్రజాస్వామ్యం అంటూ నీతి సూత్రాలు వల్లిస్తున్నారు. ప్రజాస్వామ్య,రాజ్యాంగ హంతకుడు అయిన జగన్ రెడ్డి కి పవిత్రమైన ప్రజాస్వామ్యం,రాజ్యాంగం పై మాట్లాడే హక్కులేదు అంటున్నారు ప్రజలు.

# పునరుత్పాదక ఉద్యోగకల్పనలో భారత్ భేష్

- ఉద్యోగాల సృష్టిని ప్రభావితం చేసే ప్రభుత్వ, ప్రైవేట్ రంగ విధానాల నివేదిక
- విశ్వ వ్యాప్తంగా పునరుత్పాదక శక్తిరంగంలో 2023లో ఉద్యోగాలు 1.67 కోట్లు
- సౌర, పవన సామర్థ్యంలో మూడింట రెండు వంతులు చైనాలోనే ఉద్యోగాలు
- 2023లో ఈ రంగంలో మనదేశం మొత్తం 10.2 లక్షల ఉద్యోగాలు మాత్రమే
- రెండవ అతిపెద్ద ఉద్యోగాలను కల్పిస్తున్న ద్రవ జీవ ఇంధనాలు




జనక మోహన రావు దుంగ
8247045230

అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ (ఐఆర్ఇఎన్ఎ), అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) సంయుక్తంగా చేసిన విడుదలచేసిన నివేదిక 2024 విడుదలచేసింది. ఇది పునరుత్పాదక ఇంధన విస్తరణ, పారిశ్రామిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, లేబర్ మార్కెట్ కార్యక్రమాలకు సంబంధించిన ఉద్యోగాల సృష్టిని ప్రభావితం చేసే ప్రభుత్వ, ప్రైవేట్ రంగ విధానాలను నివేదిక అంచనా వేస్తుంది. ఇది పునరుత్పాదక ఇంధన రంగంలో ఉపాధి ధోరణుల యొక్క సమగ్ర అవలోకనాన్ని అందిస్తుంది. ఈ నివేదిక ప్రకారం పునరుత్పాదక శక్తిరంగంలో 2023లో కల్పించబడ్డ ఉద్యోగాలు 1.67 కోట్లుగా నమోదయ్యాయి. అంతకు ముందు యేడాది ఇవి 1.37కోట్లగా ఉన్నాయి. ఇది 18 శాతం వార్షిక పెరుదలకు సమానం. అయితే ప్రపంచ వ్యాప్తంగా ఒకే తీరునలేదు. ప్రపంచ సౌర, పవన సామర్థ్యంలో మూడింట రెండు వంతులు చైనాలోనే ఉద్యోగాలు కల్పించబడ్డాయి. 70.4 లక్షల పునరుత్పాదక శక్తి ఉద్యోగాలతో చైనా అగ్రగామిగా ఉంది. ఇది ప్రపంచ మొత్తంలో 46 శాతానికి సమానం. తరువాత స్థానంలో 18 లక్షల ఉద్యోగాలతో యూరోపియన్ యూనియన్, 15.6 లక్షలతో బ్రెజిల్ ఉంది. యునైటెడ్ స్టేట్స్, ఇండియాలు ఒక్కొక్కటి దాదాపు పది లక్షల ఉద్యోగాలను కల్పి స్తున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న సోలార్ ఫోటోవోల్టాయిక్స్ (పివి) రంగం నుండి బలమైన ప్రేరణ కొనసాగింది. ఇది ప్రపంచవ్యాప్తంగా 72 లక్షల ఉద్యోగాలకు మద్దతు ఇచ్చింది. వీటిలో 46 లక్షలు చైనాలోనే ఉన్నాయి. ద్రవ జీవ ఇంధనాలు రెండవ అతిపెద్ద ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. తరువాత జలవిద్యుత్, పవన రంగాలలో ఉన్నాయి. జీవ ఇంధనాల ర్యాంకుల్లో బ్రెజిల్ అగ్రస్థానంలో ఉంది. ఈ రంగంలో ప్రపంచం లోని 28 లక్షల ఉద్యోగాలలో మూడవ వంతు వాటాను కలిగి ఉంది. విపరీతమైన ఉత్పత్తి ఇండోనేషియాను రెండవ స్థానంలో ఉంచింది. ఇది ప్రపంచ జీవ ఇంధనాల ఉద్యోగాలలో నాలుగింట ఒక వంతుకు సమానం. బ్రెజిల్, చైనా, భారతదేశం, పాకిస్తాన్, వియత్నాం పరిశ్రమలో అతిపెద్ద యజమానులుగా ఉన్నాయి. పవన రంగంలో, చైనా, ఐరోపాలు ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. టర్బైన్ తయారీ, ఇన్‌స్టాలేషన్‌లలో అగ్రగామిగా ఈ దేశాలు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 15 లక్షల ఉద్యోగాలకు వరుసగా 52 శాతం, 21 శాతం సహకారం అందించాయి. అపారమైన వనరుల ఉన్నప్పటికీ ఆఫ్రికా ప్రపంచ పునరుత్పాదక పెట్టుబడిలో కొద్దిపాటి వాటాను మాత్రమే పొందుతోంది. ఇది 2023లో మొత్తం 3.24 లక్షల పునరుత్పాదక ఉద్యోగాలను మాత్రమే కల్పించాయి. 2030 నాటికి పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాలంటే ప్రపంచం వేగవంతంగా చర్యలు తీసుకోవాలి.


2023లో ఈ రంగంలో మనదేశం మొత్తం 10.2 లక్షల ఉద్యోగాలను కల్పించింది. దేశంలో పునరుత్పాదక రంగంలో ఉద్యోగాల కల్పనలో జలవిద్యుత్ రంగం దాదాపు 4,53,000 ఉద్యోగాలను కల్పించి అగ్రగామిగా ఉంది. ప్రపంచ మొత్తంలో 20% వాటాను కలిగి ఉంది. చైనా తర్వాత రెండవది. భారతదేశంలోని సోలార్ పి.వి రంగం ఆన్ గ్రిడ్, ఆఫ్ గ్రిడ్ సిస్టమ్‌లలో దాదాపు 3,18,600 మంది ఉద్యోగులను కలిగి ఉంది. భారతదేశం 2023లో 9.7 గిగా వాట్ సౌర పివి సామర్థ్యాన్ని జోడించింది. కొత్త ఇన్‌స్టాలేషన్‌లు సంచిత సామర్థ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఐదవ స్థానంలో నిలిచింది. ఇది సంవత్సరం చివరి నాటికి 72.7 గిగా వాట్సుకి చేరుకుంది. భారతదేశం యొక్క కార్యాచరణ మాడ్యూల్ తయారీ సామర్థ్యం 2023లో 46 గిగా వాట్స్ గా ఉంది. 2024లో 58 గిగా వాట్స్ కి పెరుగుతుందని అంచనా వేయబడింది. అదేవిధంగా వోల్టాయిక్ సెల్ తయారీ సామర్థ్యం 2023లో 26 గిగా వాట్స్ గా ఉంది. 2024లో 32 గిగా వాట్స్ కి చేరుతుందని అంచనా వేయబడింది. దీనితో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా చైనా తర్వాత రెండవ అతిపెద్ద పివి తయారీదారుగా అవతరించింది. 2023లో గ్రిడ్ కనెక్ట్ చేయబడిన సోలార్ పివిలో 2,38,000 ఉద్యోగాలను కలిగి ఉందని అంచనా వేసింది. ఇది 2022 నుండి 18% పెరుగుదల. ఆఫ్ గ్రిడ్ సోలార్ సెక్టార్‌లో దాదాపు 80,000 మంది పనిచేశారు. భారతదేశం 2023లో 44.7 గిగా వాట్స్ సంచిత పవన విద్యుత్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా నాల్గవ స్థానంలో ఉంది. 2023లో దేశం 2.8 గిగా వాట్స్ పవన సామర్థ్యాన్ని జోడించింది. ఇది ఐదు సంవత్సరాల మందవృద్ధి తర్వాత గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. భారతీయ పవన రంగం 2023లో సుమారు 52,200 మందికి ఉపాధిని కల్పించింది. దాదాపు 40% కార్యకలాపాలనిర్వహణలో, 35% సంస్థాపనలో ఉంది. 2023లో భారతదేశంలోని పునరు త్పాదక ఇంధన రంగంలో 10.2 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు, ఇందులో హైడ్రోపవర్, సోలార్ ఫోటోవోల్టాయిక్‌లు అత్యధిక వ్యక్తులకు ఉపాధిని కల్పించాయి. దానికి అదనంగా, పవన శక్తి 52,000 ఉద్యోగాలను సృష్టించింది, లిక్విడ్ బయోఫ్యూయల్స్ 35,000, సాలిడ్ బయోమాస్ 58,000 ఉద్యోగాలను అందించాయి. సోలార్ హీటింగ్, కూలింగ్ సెక్టార్‌లో 17,000 మందికి ఉపాధి లభించింది. బయోగ్యాస్ 85,000 ఉద్యోగాలను సృష్టించింది.

పునరుత్పాదక వనరుల నుండి వార్షిక విద్యుత్ ఉత్పత్తి పునరుత్పాదక శక్తి కోసం భారతదేశం యొక్క అంకితభావం ఇటీవలి సంవత్సరాలలో వార్షిక విద్యుత్ ఉత్పత్తి ధోరణులలో స్పష్టంగా కనిపిస్తుంది.

**మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు:**

భారతదేశం అనేక రకాల కార్యక్రమాల ద్వారా స్థిరమైన ఇంధన భవిష్యత్తును వేగవంతం చేస్తోంది. ముఖ్య కార్యక్రమాలలో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్, పి.యం కుసుమ్, పియం సూర్య ఘర్ పథకాలు ఉన్నాయి. ఈ ప్రయత్నాలు పునరుత్పాదక శక్తిని స్వీకరించడమే కాకుండా గణనీయమైన ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టిస్తాయి. ప్రపంచ పునరుత్పాదక శక్తి రంగంలో శ్రామికశక్తి 2022లో 1.37 కోట్ల నుండి 1.62 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదలకు భారతదేశం గణనీయమైన సహకారం అందించింది. భారతదేశంలో పునరుత్పాదక శక్తి వృద్ధి చెందుతూనే ఉంది. ఇది ఆర్థిక వ్యవస్థను పెంచడమే కాకుండా లక్షల మందికి స్థిరమైన జీవనోపాధిని కూడా సృష్టిస్తోంది. హరిత భవిష్యత్తును రూపొందించడంలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తుంది. ఇంధన స్వాతంత్ర్యం, పర్యావరణ స్థిరత్వం వైపు భారతదేశం యొక్క ప్రయాణానికి మద్దతు ఇస్తుంది. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఉపాధి కోసం కొత్త మార్గాలను తెరుస్తుంది.

# 'పీఎంకిసాన్' నిబంధనలు సవరించాలి




ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం (పీఎం కిసాన్) ప్రారంభించినప్పటి పాత మార్గదర్శకాలనే ఇప్పటికీ కొనసాగించటం కారణంగా లక్షలాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వ సాయం అందడం లేదు. దేశ వ్యాప్తంగా ఐదెకరాలలోపు సాగుభూమి ఉన్న రైతులకు కేంద్రం పీఎం కిసాన్ స్కీం ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ఏటా రూ.6 వేల నగదును మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. 2018 డిసెంబరు నుంచి 2019 ఫిబ్రవరి 1 మధ్య భూమి ఎవరి పేరుతో ఉంటే వారే పీఎంకిసాన్ పథకానికి అర్హులని కేంద్రం మార్గదర్శకాల్లో పేర్కొంది. భూయజమాని మరణిస్తే వారసులకు భూమి సంక్రమించడం అలాగే ఇతర రైతులు భూమి కొనుగోలు చేయడం చాలావరకు భూ బదలాయింపులు జరుగుతున్నాయి. అర్హతను బట్టి యాజమాన్య బదిలీతో భూమి ఉన్న రైతులకు ఈ పథకం వర్తింపజేయాల్సి ఉంది. కానీ 1.2.2019 తర్వాత సేల్ డీడ్, పార్టీషియన్ డీడ్, గిఫ్ట్ డీడ్ ద్వారా భూమి సంక్ర మించిన రైతులు అర్హులు కాదంటూ 2020 మార్చి 29న కేంద్రం సవరణ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు 2019 నుంచి ఐదేళ్లపాటు కొనసాగుతాయని తెలిపింది.ఈ సవరణల ద్వారా 2019 ఫిబ్రవరి 1 తర్వాత భూమి బదిలీ కాబడిన రైతులు పీఎం కిసాను అనర్హులవు తున్నారు. కటాఫ్ తేదీ ముగిసిన తర్వాత కేంద్రం పీఎంకిసాన్ పథ కాన్ని అందరికీ వర్తించే విధంగా నిబంధనలు సవరించాల్సి ఉన్నా..ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదు. దీంతో పీఎంకిసాన్ పథకానికి అర్హులైన సన్న, చిన్నకారు రైతు లకు నిధులు అందకుండా పోతున్నాయి.

కేంద్రం లో మూడవసారి అధికార పీఠం పై కొలువుదీరిన మోడీ సర్కారు దేశం లోని పేద , దిగువ మధ్యతరగతి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పీఎంకిసాన్ పథకంలో ప్రస్తుతం అమలుచేస్తున్న నిబంధనలను సవరిస్తూ అర్హతకలిగిన ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలి .

అప్పన్న గొనప
9440733620

# ఒంగోలులో హేతువాదసభలు

హేతువాద నాస్తికోద్యమాలతోనే సమాజాభివృద్ధి. ఏదేశమైనా అభివృద్ధిచెందాలంటే ఆదేశంలో మూఢ నమ్మకాలు ఎంత తక్కువగాఉంటే ,అదేశం అంతగా అభివృద్ధి పథంలో ముందుకుపోతుంది .మనదేశంలో ముఖ్యంగా తరతరాలుగా పెద్దలనుండివస్తున్న ఆచారాలు సాంప్రదాయాలు పేరుతో చాందసభావాలను ప్రజల వదులుకోలేకపోతున్నారు.సైన్సు ఎంతగా అభివృద్ధి చెందినా కుడా మనమెదళ్లలో మన తాతయ్యలు , అమ్మమ్మలు నూరిపోసిన దేవుడూ , దెయ్యం , అడుగో బూచోడు లాంటి మాటలు, పుక్కిటి పురాణాలు , మంత్రాలు శాపాలూ వీటిబారినుండి బయటపడలేకపోవటమే కారణం. ఎంతచదువుకున్నా శాస్త్రీయదృక్పదం లోపించినకారణంగా డాక్టరులు సయితం మృత్యుంజయయాగాలు చేస్తున్నారు . విద్యార్థులకు శాస్త్రీయవిద్య అందించాల్సిన అనంతపురం KD యూనివర్శిటీ వైస్ చాన్సలర్లు యూనివర్శిటీలలో మృత్యుంజ యయాగాలు చేస్తున్నారు .వారణాశి లోని బెనారస్ హిందూ యూనివర్సిటిలో భూతవైద్యాన్ని కొర్సులుగా పెడుతున్నారు .ఇప్పటికే కొన్ని యూనివర్శిటీలలో వాస్తుజ్యోతిష్యాలను కోర్సులు గాపెట్టి , జనాన్ని మోసం చేసి బ్రతకండని సర్టిఫికేట్లు ఇస్తున్నారు .పదార్ధము సృష్టించబడదు , నాశనంకాదు , మార్పుచెందుతుం ది అని విద్యార్థులకు భోదించే ఫిజిక్స్ ప్రొఫిసర్, ఎవడో ఒక బాబా గారు నొట్లోంచి లింగం తీస్తే , అమాంతంవెళ్లి వాడికాళ్లకు సాష్టాంగపడుతున్నాడు. సూర్యుడు చంద్రుడు భూమి ఒకదాని చుట్టు ఒకటి తిరిగేక్రమంలో సూర్య గ్రహణం , చంద్రగ్రహణం ఏర్పడుతాయని పాఠాలు చేప్పే సైన్సు పంతులు గ్రహణం రోజు గ్రహణసమయంలొ కదిల్తే అరిష్టమని దుప్పటి కప్పుకుని పడుకునే సైన్సు పంతుళ్లు ఉన్నారు.అర్టికల్ 51 ఏ (H) లోవ్రాసుకున్న ప్రశ్నించేతత్వము, శాస్త్రీయ అలోచన, మానవవాదాన్ని పెంచటం ప్రతి పౌరుని బాధ్యత అన్నసూత్రాలను అమలు పరుస్తామని ప్రమాణం చేసిన మోడీగారు ఒక సైన్సు కాంగ్రెసు సభలో , పురాణాలలో వినాయకునితల ఎనుగు తొండం తో అతికించడాన్ని ఈరొజు జరిగె సర్జరీలతో పోల్చిచెప్పాడంటే పాలకులు ఎంత అజ్ఞానంతో కూరుకపోయారో ఉహించుకోవచ్చు .ప్రధానులకు సయితం సైన్సు తెలియదు అనుకోవలా లేక నాటకాలు ఆడుతున్నారు అనుకోవలా !!ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమాలపేరుతో మోసంచేస్తున్న బాబాలవద్దకు అధికారికంగావెళ్లి సాష్టాంగపడుతున్న ఐఏఎస్ లు , ఐపీఎస్‌లు, గవర్నర్ల , ప్రజాప్రతినిధులు రాజ్యాంగములోని లౌకికవాదాన్ని మంటగలుపుతున్నా అడిగేవాడు లేడు .అధునిక విజ్ఞానంతో తయారుచేసిన ప్రచారసాధనాలు అనగా టీవిలు, రేడియోలలో రంగురాళ్లు మీజీవితాలు మారుస్తాయని, పేరుమార్చుకుంటే మీ జీవితాలు మారతాయని, పలానా రుద్రాక్షలు ధరిస్తే జీవితాలు మారతాయని, అశాస్త్రీయమైన వాస్తూ జ్యోతిష్యాలను బోధించటం , అష్టలక్ష్మి యంత్రాలు ధరి స్తే లక్ష్మీఅమ్మవారు మీయింట తిష్టవేస్తుంది అని ప్రాచారం చేసే ప్రకటనలవలన అమాయక ప్రజలు తమ ధన మాన ప్రాణాలను పోగొట్టుకుంటున్నా కూడా పట్టించుకోని ప్రభుత్వాలు .2019 లోకర్ణాటక ముఖ్యమంత్రి యద్యూరప్ప ఎవడొ సంఖ్యా శాస్త్రజ్ఞుడు చెప్పాడని తనపేరుని యడియూరప్ప గామార్చుకున్నాడు.ఆమధ్య మదనపల్లిలో ఒక బాబా బోధనలకు లొనై తలిదండ్రులు ఇద్దరి అమ్మాయిలను అత్యంత కిరాతకంగా చంపారు .గొదావరి జిల్లాలో యేసుప్రభు పిలుస్తున్నాడంటూ ముగ్గురుమహిళలు ఉరివేసుకుని చనిపోయారు.కేరళాలో ఒక ముస్లిం మహిళ ఆరుసంవత్సరాల కొడుకుని దేవుని బలిఇచ్చింది .ఈపరిస్థితులలో ప్రజలను శాస్త్రీయ విజ్ఞానం ద్వారా చైతన్యపరచేందుకు AP హేతువాదసంఘం నవంబరు 9 , 10 తేదీలలో ఒంగోలు లోని మల్లయ్య లింగం భవన్ (సీపిఐ)కార్యాలయంలో మహాసభలు నిర్వహిస్తుంది. ఈసభలొ ముఖ్య వక్తగా సినియర్ పాత్రికేయులు కె .శ్రీనివాస్ పాల్గొనెదరు.ఇంకా పౌరహక్కుల సంఘము రాష్ట్రాధ్య క్షులు ముప్పాళ సుబ్బారావు, బి .సాంబశివరావు, రమేష్, కొడలి శ్రీనివాసరావు, డాక్టరు సమరం, బీరం సుందరరావు, హేతువాద సంఘం రాష్ట్రాధ్యక్షులు నార్నెవెంకటసుబ్బయ్య , మొదలైనవారు పాల్గొనెదరు.

# పాకిస్తాన్ క్వెట్టా రైల్వే స్టేషన్‌లో బాంబు పేలుడు..

- 14 మంది పాక్ ఆర్మీ సైనికులతో సహా 26 మంది మృతి..
- బాధ్యత ప్రకటించుకున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ..

క్వెట్టా : పాకిస్తాన్లో శనివారం భారీ పేలుడు సంభవించింది. బలూచిస్తాన్ ప్రావిన్స్ రాజధాని క్వెట్టాలోని రైల్వే స్టేషన్లో బాంబు పేలి 26 మంది మరణించారు. పాకిస్తాన్ ఆర్మీ సైనికులే లక్ష్యంగా బాంబు దాడి జరిగినట్లు తెలుస్తోంది. చనిపోయిన 26 మందిలో 14 మంది సైనికులు ఉన్నారు. క్వెట్టా స్టేషన్ నుంచి పెషావర్కు ఈ రోజు ఉదయం రైలు బయలుదేరే ముందు ఈ పేలుడు సంభవించింది. పేలుడుకు సంబంధించిన వీడియోలో, ఫోటోలు వైరల్గా మారాయి.

అయితే, ఈ పేలుడు తమ పనే అని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ప్రకటించింది. పాక్ ఆర్మీని లక్ష్యంగా చేసుకుని దాడి జరిపినట్లు చెప్పింది. క్వెట్టా రైల్వే స్టేషన్లోని పాకిస్తాన్ ఆర్మీ యూనిట్పై దాడి చేసినట్లు ఒక ప్రకటనలో బీఎల్ఏ ప్రకటించింది. పాకిస్తాన్ నుంచి బలూచిస్తాన్ స్వాతంత్ర్యం కోసం బీఎల్ఏ పోరాడుతోంది. ఇటీవల కాలంలో ఈ సంస్థ పాక్ ఆర్మీతో పాటు, చైనీయులు లక్ష్యంగా దాడులు చేస్తోంది. ముఖ్యంగా బలూచిస్తాన్ లోని గ్వాదర్ పోర్టుని, చైనాలోని జిన్జియాంగ్ ప్రావిన్సుని కలుపుతూ సిపెక్ ప్రాజెక్ట్ చేపడుతోంది చైనా. ఈ ప్రాజెక్టులో పనిచేస్తే చైనీయులతో పాటు దానికి రక్షణగా నిలుస్తున్న పాక్ ఆర్మీ, పోలీసులపై బీఎల్ఏ విరుచుకుపడుతోంది. తమ బలూచిస్తాన్ నుంచి పాకిస్తాన్ ప్రభుత్వంతో పాటు చైనా సహజ వనరుల్ని కొల్లగొడుతోందని బీఎల్ఏ ప్రధాన ఆరోపణ.





## మహారాష్ట్రలో ఎన్నికల పేరుతో

# కర్ణాటకలో దోపిడీ


- మహా అఘాడీ పెద్ద మోసగాళ్ల ఏటీఎంగా మహారాష్ట్ర
- బీజేపీకి మహారాష్ట్ర ఆశీస్సులు ఉన్నాయి
- మహాయుతి మహారాష్ట్ర అభివృద్ధిని రెట్టింపు చేస్తుంది
- మాకు మొదటి దేశం అనే భావన ప్రధానం
- గత రెండేండ్లలో 4 కోట్ల ఇళ్లు నిర్మించాం.. మరి మూడు కోట్లు నిర్మిస్తాం
- మహా ఎన్నికల సభలో కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ ధ్వజం

కోలార్ : మహారాష్ట్రలోని అకోలాలో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహారాష్ట్రలో ఎన్నికల పేరుతో కర్ణాటకలో వసూళ్లు రెట్టింపయ్యాయని ప్రధాని మోడీ అన్నారు. మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతున్నాయని, కర్ణాటకలో కోలుకుంటున్నారని ప్రధాని మోడీ అన్నారు. కర్ణాటకలో మద్యం దుకాణదారుల నుంచి రూ.700 కోట్లు రికవరీ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ఏర్పడితే ఆ రాష్ట్రం కాంగ్రెస్ రాజకుటుంబానికి ఏటీఎంగా మారుతుందని ప్రధాని మోడీ అన్నారు. ప్రస్తుతం హిమాచల్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు కాంగ్రెస్ రాజకుటుంబానికి ఏటీఎంలుగా మారాయి. ఈ రాష్ట్రాల్లో రికవరీ రెట్టింపు అయింది. స్కాములతో ఎన్నికల్లో పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎన్ని కుంభకోణాలకు పాల్పడుతుందో ఊహించుకోవచ్చు. మహారాష్ట్రలో చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రధాని అన్నారు. మహా అఘాడీ పెద్ద మోసగాళ్ల ఏటీఎంగా మహారాష్ట్ర మారడాన్ని మేం అనుమతించబోం. మహారాష్ట్ర ఆశీస్సులు బీజేపీకి ఉన్నాయి. మహారాష్ట్ర నన్ను ఉదారంగా ఆశీర్వదించింది. మహారాష్ట్రకు సేవ చేయడంలో ఉన్న ఆనందం వేరు. కేంద్రంలో నా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు మాత్రమే గడిచిందన్నారు. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో ఎన్నో పథకాలు ప్రారంభించామని మోడీ పేర్కొన్నారు. గత రెండేండ్లలో 4 కోట్ల ఇళ్లు నిర్మించామని ప్రధాని మోడీ చెప్పారు. పేదలకు మరో 3 కోట్ల కొత్త ఇళ్లు కట్టిస్తామన్నారు. మహారాష్ట్రలోని పేదల శాశ్వత ఇళ్లు కల నెరవేరనుంది. బీజేపీ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తోందని ప్రధాని అన్నారు. మహాయుతి ప్రభుత్వం మహారాష్ట్ర అభివృద్ధిని రెట్టింపు వేగంతో ముందుకు తీసుకెళ్తుంది. మాకు మొదటి దేశం అనే భావన ప్రధానం. దేశం మొదటి స్ఫూర్తి భారతదేశానికి నిజమైన బలమన్నారు ప్రధాని మోడీ. దేశం ఎంత బలహీనంగా ఉందో, కాంగ్రెస్ అంత బలపడుతుందని కాంగ్రెస్ పార్టీకి తెలుసునని, అందుకే వివిధ కులాల వారితో పోరాడాలని కోరుకుంటున్నామని, ఇదే కాంగ్రెస్ స్వభావమని ప్రధాని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, కాంగ్రెస్ మన దళిత సమాజాన్ని ఏకం చేయడానికి ఎప్పుడూ అనుమతించలేదు, కాంగ్రెస్ కూడా మన ఎస్టీ సమాజాన్ని వివిధ కులాలుగా విభజించింది. ఓబీసీ పేరు వినగానే కాంగ్రెస్ మండిపడుతోందన్నారు.

### ఆర్టికల్ 370 అంటే

## కాంగ్రెస్‌కు ఎందుకంత ప్రేమ?

**నాందేడ్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ**



నాందేడ్: మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోడీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. ఆర్టికల్ 370 ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడుతోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రశ్నించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతి కూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుందన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోడీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్పై కాంగ్రెస్కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోడీ అన్నారు.

అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోడీ పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.

### దక్షిణ కొరియాలో నిలిచిన

## విమానాలు, ఓడలు

- జీపీఎస్ వ్యవస్థను ఉత్తర కొరియా తారుమారు చేయడమే కారణం
- కిమ్ చేష్టలతో సమస్యలు తలెత్తినట్లు పేర్కొన్న అధికారిక వర్గాలు



సియోల్: దక్షిణ కొరియా కు చెందిన గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ ను ఉత్తర కొరియా తారుమారు చేయడంతో అక్కడి విమానాలు, ఓడల సర్వీసులకు అంతరాయం కలిగినట్లు ఆ దేశ అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. రెండు రోజులుగా ఉత్తర కొరియా చేస్తున్న పనుల వల్ల తమ విమాన సర్వీసులు, పశ్చిమ సముద్ర ప్రాంతంలో నడుస్తున్న ఓడల రవాణాలో సమస్యలు తలెత్తాయని, ఇకనైనా ఇలాంటి కవ్వింపు చర్యలు మానుకోవాలని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఉత్తర కొరియాకు హితవు పలికారు. దీనివల్ల ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

ఈ ఏడాది మే 29 నుంచి జూన్ 2 మధ్య ఉత్తర కొరియా పంపించే చెత్త బెలూన్ల కారణంగా జూన్ నుంచి తమ రాజధాని సియోల్కు చెందిన రెండు విమానాశ్రయాల్లోని రన్వేలను దాదావు 20 రోజుల్లో మూసివేయాల్సి వచ్చిందని, ఆ సమయంలో టేకాఫ్లు, ల్యాండింగ్లు సమస్యాత్మకంగా మారాయని దక్షిణ కొరియా ప్రభుత్వం తెలిపింది. దీని కారణంగా 500 విమానాలు, వందలాది నౌకలు జీపీఎస్ సమస్యలు ఎదుర్కొన్నట్లుగా ఈ విషయంపై యుఎన్ ఏవియేషన్ బాడీ ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొంది. జామింగ్ను ఆపాలని ఈ సంస్థ ఉత్తర కొరియాను హెచ్చరించింది.

కాగా ఇటీవల ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. మే చివరివారం నుంచి దక్షిణ కొరియా గగనతలంపైకి వేల సంఖ్యలో చెత్త బెలూన్లు పంపింది. ఈక్రమంలోనే దక్షిణ కొరియాతో తమకున్న సరిహద్దును పూర్తిగా మూసివేస్తున్నట్లు కిమ్ సర్కారు నిర్ణయించింది. అందులోభాగంగా ఇరుదేశాలను కలిపే రోడ్లు, రైల్వే మార్గాలను ఉత్తర కొరియా బాంబులతో పేల్చివేసింది. మరోవైపు ఉత్తరకొరియా సరిహద్దుల వెంబడి నిఘాను పెంచింది. కాగా రష్యా-ఉక్రయిన్ల మధ్య యుద్ధం జరుగుతున్న సమయంలో రష్యాకు మద్దతుగా పెద్దసంఖ్యలో ఉత్తర కొరియా సైనికులు ఆ దేశానికి వెళ్లడాన్ని దక్షిణ కొరియా తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాకుండా ఉత్తర కొరియా అణు పరీక్షలు నిర్వహిస్తుండటంపై ఆందోళన వ్యక్తంచేస్తోంది.

### అవినీతిపరులను తలకిందులుగా

## వేలాడదీస్తాం

**ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో కేంద్రమంత్రి అమిత్ షా**



రాంచీ: అవినీతిపరులను తలకిందులుగా వేలాడదీస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఝార్ఖండ్ లోని పాలము ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఝార్ఖండ్ ముక్తి మోర్చా సంకీర్ణ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతిమయ సర్కారుగా మారిందని.. ఇకనైనా ప్రజలు వారిని గద్దె దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చొరబాటుదారులను అరికట్టడం కేవలం మోదీ నాయకత్వంలోని భాజపా వల్లే సాధ్యమవుతోందన్నారు. ఓబీసీ కోటాకు వ్యతిరేకంగా కాంగ్రెస్ మహారాష్ట్రలోని కొన్ని వర్గాలకు 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని.. అయితే మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకం అనే విషయాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలని అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీ తన వెంట ఎప్పుడూ రాజ్యాంగాన్ని తీసుకెళ్లి, ప్రచారాల్లో దానిని చూపిస్తుండటాన్ని ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ నేత నకిలీ రాజ్యాంగ ప్రతిని చూపిస్తూ దానిని అపహాస్యం చేస్తున్నారని అమిత్ షా దుయ్యబట్టారు.

జమ్మూకశ్మీర్ ఎన్నటికీ భారత్లో అంతర్భాగమేనని.. ఎన్ని తరాలు వచ్చి అడిగినా ఆర్టికల్ 370 ని పునరుద్ధరించే అవకాశం లేదని షా పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో పెరుగుతున్న అక్రమ చొరబాటుదారుల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అది తమ పొలిటికల్ అజెండా అని సీఎం హేమంత్ సోరెన్ విమర్శిస్తున్నారని అన్నారు. సోరెన్ వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని దుయ్యబట్టారు.

### గాజాలో కరవు విలయతాండవం

## తక్షణమే సాయం పెంచాలంటూ డబ్ల్యూహెచ్వో వార్నింగ్




వాషింగ్టన్ : గాజాలో కరవు విలయతాండవం చేస్తోంది. ఏడాదికిపైగా గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం చేస్తోంది. ఇప్పటికే ప్రజలు పిట్టల్లా రాలిపోయారు. భవంతులు కుప్పకూలాయి. ఆహార ఉత్పత్తులు అడుగంటాయి. స్వచ్ఛంద సంస్థల సహాయాలు నిలిచిపోయాయి. దీంతో కరవు మరింత దుర్భిక్షంగా మారింది. కనీస అవసరాలు తీర్చుకోలేక ప్రజలు ఆకలితో అల్లాడిపోతున్నారు. దీంతో అక్కడి పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే సాయం పెంచాలంటూ ఆదేశించింది.

అక్టోబర్ 7, 2023లో ఇజ్రాయెల్పై హమాస్ దాడికి తెగబడింది. ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా తీసుకెళ్లిపోయింది. దీంతో అప్పటి నుంచి ఇజ్రాయెల్ ప్రతీకారంతో రగిలిపోతుంది. అప్పటి నుంచి హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకరదాడులు చేస్తోంది. చాలా మంది నిరాశ్రయులుగా మారారు. మరికొందరు తరలిపోయారు. అయితే కొంత కాలం స్వచ్ఛంద సంస్థలు సాయం అందించడంతో కడుపు నింపుకున్నారు. అయితే కొంత కాలం నుంచి గాజాకు వెళ్లే దారులు మూసివేయబడ్డాయి. దీంతో సాయం నిలిచిపోయింది. దీంతో గాజాలో మరింత క్షామం పెరిగింది. ఆకలితో అల్లాడిపోతున్నారు. దీంతో అక్కడి పరిస్థితులను చూసి డబ్ల్యూహెచ్వో వార్నింగ్ ఇచ్చింది. తక్షణమే సాయం పెంచాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఇదిలా ఉంటే శుక్రవారమే గాజాకు వెళ్లే దారిని ఇజ్రాయెల్ విడిచిపెట్టింది.

తక్షణమే మానవతా సాయం అందించకపోతే గాజా పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ప్రజలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని.. తక్షణమే ఆహారంతో పాటు ఔషధాలు అందించాలని సూచించింది. మరోవైపు బ్లాక్ మార్కెట్లో విపరీతమైన ధరలతో వస్తువులు అమ్ముతున్నారు. దీంతో కొనలేని పరిస్థితులు నెలకొన్నాయి.

## మన దేశంలో సమానత్వం ఉంది

**కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కీలక వ్యాఖ్యలు**




బెంగళూరు: మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పితృస్వామ్యం మహిళ ఎదుగుదలను అడ్డుకుంటే ఇందిరా గాంధీ ఏ విధంగా ప్రధానమంత్రి అయ్యారని ప్రశ్నించారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో సమానత్వం ఉందని స్త్రీ, పురుష వివక్షత లేదన్నారు.

మహిళా సాధికారతపై అడిగిన ప్రశ్నపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. భారత్లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్యం అడ్డుకుంటే.. మరి ఇందిరాగాంధీ ప్రధాని ఎలా అయ్యారు..? ఇలాంటివి విని మోసపోకండి. మీ కోసం మీరు నిలబడి, తర్కయుక్తంగా మాట్లాడితే. ఏ పితృస్వామ్యం మిమ్మల్ని, మీ ఎదుగుదలను అడ్డుకోలేదు అని సీతారామన్ పేర్కొన్నారు. అయితే.. మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, దీని కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

భారత్లో ఆవిష్కర్తలకు ఉన్న అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆమె బదులిచ్చారు. ప్రధాని మోదీ ఆవిష్కర్తలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. కొత్త ఆవిష్కరణల కోసం కేంద్రం కృషి చేస్తోంది. అది మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు తగిన మార్కెట్లను కనుగొనేందుకు కృషి చేస్తోంది అని తెలిపారు. మొత్తం ప్రభుత్వ కొనుగోళ్లలో 40 శాతం ఎమ్ఎస్ఎమ్ఈల నుంచే వస్తున్నాయని వెల్లడించారు. దీనివల్లే 2 లక్షల స్టార్టప్లు పుట్టుకొచ్చాయని.. అందులో 130 యూనికార్న్లుగా అవతరించాయని అన్నారు.

# మినిస్ట్రీ ఆఫ్ సెక్స్.. రష్యాలో కొత్త మంత్రిత్వ శాఖ..?

- జనన మరణాల్లో కనిపిస్తోన్న భారీ వ్యత్యాసం
- ఆందోళనకు గురిచేస్తోందన్న రష్యా
- జననాల రేటు ను పెంచేందుకు కొత్త ఆలోచనలు



మాస్కో: రెండేళ్లకుపైగా ఉక్రెయిన్ తో యుద్ధంలో మునిగిపోయి ఉన్న రష్యా కొత్త సమస్యను ఎదుర్కొంటోంది. గత కొన్నేళ్లుగా రష్యా లో జనన-మరణాల్లో అంతరం భారీగా పెరుగుతున్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ తరుణంలో మినిస్ట్రీ ఆఫ్ సెక్స్ పేరిట కొత్త శాఖను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన వచ్చింది. కుటుంబ రక్షణకు సంబంధించిన పార్లమెంట్ కమిటీ ఇప్పుడు దానిని పరిశీలిస్తోందని అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది.

జనన మరణాల రేటులో అంతరాన్ని తగ్గించేందుకు సరికొత్త వ్యూహాలను అమలు చేయాలంటూ అధ్యక్షుడు పుతిన్ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ఓ ఏజెన్సీ ఈ ప్రతిపాదన చేసింది. జననాల రేటు ( )ను పెంచే కార్యక్రమాలన్ని ఈ శాఖ పరిధిలో ఉంచాలంటూ కొన్ని సూచనలు చేసింది. బంధాలను ప్రోత్సహించేందుకు యువతకు ఫస్ట్ డేట్కు 5000 రూబెల్స్ ఇవ్వాలని సూచించింది. ఇంటిపనులు, పిల్లలను చూసుకునేందుకు ఉద్యోగం మానేయాలనుకునేవారికి కొంతమొత్తం చెల్లించాలని చెప్పింది. వీటితో పాటు మరికొన్ని అసాధారణ ప్రతిపాదనలు చేసింది. ఇదిలా ఉంటే.. ఈ జననాల రేటును పెంచడం కోసం మహిళల వ్యక్తిగత వివరాలను అధికారులు సేకరిస్తున్నట్టు పలు కథనాలు పేర్కొన్నాయి. డేటా సేకరణలో భాగంగా ప్రభుత్వ రంగానికి చెందిన మహిళా ఉద్యోగులకు కొన్ని ప్రశ్నలతో కూడిన ఫామ్స్ అందినట్లు తెలిపాయి.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. రష్యా లో ఈ ఏడాదిలో జూన్ వరకు 5,99,600 మంది పిల్లలు జన్మించారు. 2023 జూన్తో పోలిస్తే దాదావు 16,000 పిల్లలు తక్కువగా పుట్టారు. 1999 నుంచి జననాల రేటులో తగ్గుదల కనిపిస్తోంది. మరోపక్క 2024 జనవరి నుంచి జూన్ మధ్య 3,25,100 మరణాలు నమోదయ్యాయని, గత ఏడాదితో పోలిస్తే ఇవి 49,000 అధికమని పేర్కొంది. రష్యాకు వచ్చిన వలసదారుల జనాభా 20.1 శాతం ఉండటంతో ఈ క్షీణత కొంతవరకు భర్తీ అయినట్లు గణాంకాలు తెలువుతున్నాయి.

కొన్నేళ్లుగా దేశంలో జనాభా పెరగడానికి సోవియట్ కాలంలో అమల్లో ఉన్న ఓ పురస్కారాన్ని 2022లో అధ్యక్షుడు పుతిన్ మళ్లీ పునరుద్ధరించారు. 10, అంతకంటే ఎక్కువమంది పిల్లల్ని కనే మహిళలకు మిలియన్ రూబెల్స్ (భారత కరెన్సీలో దాదావు రూ.13లక్షలకు పైన) నజరానా, మదర్ హీరోయిన్ అవార్డును ఇస్తామని పుతిన్ సర్కారు ప్రకటించింది. అయితే 10వ బిడ్డ మొదటి పుట్టినరోజు నాడు ఈ నగదు చెల్లిస్తామని పేర్కొంది. అప్పటికి మిగతా 9 మంది పిల్లలు జీవించి ఉండాలని షరతు పెట్టారు. ఈ ప్రకటన తర్వాత కూడా పెద్దగా మార్పు కనిపించడం లేదని తెలుస్తోంది.

### యుద్ధం విస్తరిస్తే..

## పశ్చిమాసియాకే పరిమితం కాదు

- గాజా, లెబనాన్లోపై ఇజ్రాయెల్ భీకర దాడులు
- మరోసారి స్పందించిన ఇరాన్



లెబనాన్: గాజా, లెబనాన్లలో ఇరాన్ మద్దతు గల హమాస్, హెజ్బొల్లాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే స్పందించిన ఇరాన్ కీలక వ్యాఖ్యలు చేసింది. యుద్ధం విస్తరిస్తే.. దాని దుష్ప్రభావాలు పశ్చిమాసియాకే పరిమితం కావంటూ హెచ్చరించింది. ఈ మేరకు మీడియా కథనాలు వెల్లడించాయి. ఒకవేళ యుద్ధం విస్తరిస్తే దాని హానికర ప్రభావాలు పశ్చిమాసియాకే పరిమితం కావు. ఇతర ప్రాంతాల్లోనూ అస్థిర పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని ప్రపంచం గ్రహించాలి అని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగీ వ్యాఖ్యానించారు. కాగా.. గతేడాది అక్టోబరు 7న హమాస్ మెరుపుదాడితో ఇజ్రాయెల్ ఉలిక్కి పడిన సంగతి తెలిసిందే. ఆ ఘటనలో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. 250 మందిని బందీలుగా తీసుకెళ్లారు. దీంతో హమాస్ నిర్మూలనే లక్ష్యంగా గాజాపై టెల్అవీవ్ భీకర దాడులతో విరుచుకుపడుతోంది.

హమాస్, హెజ్బొల్లాలకు ఇరాన్ మద్దతు ఉంది. హెజ్బొల్లా అధిపతి హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ అంతమొందించింది. అంతేకాకుండా, కీలక కమాండర్లు కూడా దాడుల్లో మరణించారు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రికత్తలు మరింత భగ్గుమన్నాయి. ఈ క్రమంలోనే ఖతార్ వేదికగా జరుగుతున్న కాల్పుల విరమణ, బందీల విడుదలకు హమాస్ నేతలు అంగీకారం తెలపకపోవడంతో హమాస్ను బహిష్కరించాలని అమెరికా ప్రతిపాదించింది. దీనికి ఖతార్ కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది.

# ఖతార్ నుంచి హమాస్ బహిష్కరణ..

- ఇజ్రాయిల్-హమాస్ వార్లో కీలక పరిణామం..
- హమాస్ లీడర్లను బహిష్కరిస్తూ ఖతార్ కీలక నిర్ణయం..
- డొనాల్డ్ ట్రంప్ విజయంతో మారుతున్న పరిస్థితులు..

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలిచినప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా చాలా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇన్నాళ్లు హమాస్ ఉగ్రవాదం సంస్థలకు మద్దతుగా వ్యవహరిస్తూ, హమాస్ నాయకులకు ఆశ్రయం ఇస్తున్న ఖతార్ తన వైఖరిని మార్చుకుంది. దోహాలో నివసిస్తున్న హమాస్ లీడర్లను బహిష్కరించేందుకు ఖతార్ అంగీకరించింది. అమెరికా నుంచి నుంచి వచ్చిన ఒత్తిడి తర్వాత ఖతార్ ఈ నిర్ణయం తీసుకుంది.

ఇజ్రాయిల్-హమాస్ వివాదంలో కాల్పుల విరమణ, బందీల విడుదల గురించి హమాస్తో అనేక నెలలుగా చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఇప్పటికీ బందీల విడుదల గురించి హమాస్ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. దీంతో ట్రంప్ గెలిచిన తర్వాత ఖతార్కి స్పష్టమైన ఆదేశాలు అందడంతో ఖతార్లో ఆశ్రయం పొందుతున్న ఆ సంస్థ లీడర్లను బహిష్కరించేందుకు సిద్ధమైంది.హమాస్ బందీల విడుదల విడుదల చేయడానికి, కాల్పులు విరమణ ప్రతిపాదనని ఇష్టపడకపోవడంపై ఖతార్ కూడా ఒకింత ఆగ్రహంగా ఉంది. ఈ పరిణామాలు అమెరికా ఇంట్రెస్ట్కి విరుద్ధంగా ఉన్నాయి. వారం క్రితమే హమాస్కి ఖతార్ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అమెరికన్-ఇజ్రాయిలీ బందీ అయిన హెర్ష్ గోల్డ్బెర్గ్-పోలిన్ మరణం తర్వాత హమాస్పై అమెరికా కోపంగా ఉంది. దీంతో హమాస్ నాయకుల్ని ఖతార్ బహిష్కరించాలనే విధానపరమైన నిర్ణయాన్ని తీసుకుంది.





# రేవంత్ జైలుకెళ్లడం ఖాయం

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి మూసీ అభివృద్ధి పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి జీవన విధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ 40 ఏళ్లకు పైగా ప్రజా జీవితంలో ఉన్నారని ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి పాచి కల్లు తాగిన వారి లెక్క మాట్లాడారని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. పదవులను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని తెలిపారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి మాదిరి గల్లీ రౌడీలు కూడా మాట్లాడరని చెప్పారు. కేసీఆర్ వయసుకు గౌరవం ఇవ్వకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ బర్త్ డే విషెస్ చెప్పలేదని బాధతో మాట్లాడినట్లు ఉన్నారని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని అన్నారు. సీఎం పదవి పోతుందని ఫ్రస్టేషన్‌లో రేవంత్ రెడ్డి ఉన్నారని దెప్పిపొడిచారు. మూసీ అభివృద్ధి చేయొద్దని కేటీఆర్, హరీష్ రావు ఎప్పుడైనా వద్దన్నారా అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టును అదానీ, మేగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర చేస్తున్నారని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏమైనా గంజాయి తాగి మాట్లాడుతున్నారా అని విమర్శించారు. మూసీ అభివృద్ధికి డీపీఆర్ అడిగితే తప్పా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిట్టడానికే రేవంత్ రెడ్డి పాదయాత్ర పెట్టుకున్నారని దాసోజు శ్రవణ్ ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఆంధ్రాకు అనుకూలంగా ఉన్నారని విమర్శలు చేశారు. కొరియాలో చింగే చాంగ్ నది విషయంలో అక్కడి ప్రధాని జైలుకు వెళ్లారని అన్నారు. మూసీ నది విషయంలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్తారని చెప్పారు. రేవంత్ రెడ్డిపై సుమోటోగా కేసు పెట్టి జైల్లో పెట్టాలని దాసోజు శ్రవణ్ అన్నారు. కోమటిరెడ్డికి బుద్ధి, జ్ఞానం లేదని మండిపడ్డారు. ఇరవైఏళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి ఎన్నడైనా ఫ్లోరైడ్ బాధితులను ఆదుకున్నారా అని ప్రశ్నించారు. జలసాధన సమితి ధర్నాలో కోమటిరెడ్డి ఎప్పుడైనా పాల్గొన్నారా...? అని నిలదీశారు

# కులగణనకు బీజేపీ అనుకూలమా? వ్యతిరేకమా..?

● దేశ వ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్రాన్ని ఒప్పిస్తారా ● కాంగ్రెస్ సర్కార్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక పోతున్న బీఆర్ఎస్, బీజేపీ ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః కులగణనకు బీజేపీ అనుకూలమా కాదా ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. "బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సోరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి" అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. "మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కొట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు" అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# రమేష్ కొడిచెర్లకు నెహ్రూ జాతీయ విశిష్ట సేవా పురస్కారం



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః రాష్ట్రంలో సామాజిక సేవా రంగంలో దూసుకుపోతున్న రమేష్ కొడిచెర్లకు మరో పురస్కారం దక్కింది. ఆయన సేవలను గుర్తించి నెహ్రూ జాతీయ విశిష్ట పురస్కారాన్ని అందజేశారు. శనివారం హైదరాబాద్ కింగ్ కోటి లోని తెలంగాణ సారస్వత పరిషత్. కార్తీక మాస నాట్య మహోత్సవం, జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని వివిధ రంగాల్లో సేవ చేస్తున్నటువంటి వారిని గుర్తించి. నెహ్రూ జాతీయ విశిష్ట సేవ పురస్కారం అవార్డును. ఆర్కే ఫౌండేషన్ లయన్ ,డాక్టర్. రంజిత్ ఆధ్వర్యంలో పురస్కారాలను అందజేశారు. అందులో భాగంగా ప్రముఖ సామాజిక సేవకులు రమేశ్ కోడిచెర్ల ఆకుతోటపల్లికి నెహ్రూ జాతీయ విశిష్ట సేవ పురస్కారం. అవార్డులు ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆర్కే ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ రంజిత్ కుధన్యవాదములు తెలిపారు.



# కులగణనలో దేశానికి తెలంగాణా దిక్సూచి

● ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కులగణన ● సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు ● మొదటి రెండు రోజులు అధికారులు, సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంతికించి సమగ్ర కుటుంబ సర్వే గురించి ప్రజలకు వివరిస్తారు ● సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై భట్టి సమీక్ష

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్లు, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ఇతర శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష జరిపారు. సర్వేకు సంబంధించి అధికారులకు డిప్యూటీ సీఎం పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ఈరోజు నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేస్తున్నామన్నారు. ఎన్యుమరేటర్లతో కలెక్టర్లు విస్తృతంగా మాట్లాడాలని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశం మొత్తం తెలంగాణను గమనిస్తోందని.. ప్రజల నుంచి అనేక సందేహాలు వ్యక్తమవు తుంటాయన్నారు. ఎన్యుమరేటర్లతో కలెక్టర్లు ఎప్పటికప్పుడు మాట్లాడితే ప్రజల సందేహాలు వెంటనే తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల సందేహాలను కలెక్టర్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని.. వెంటనే వాటిని నివృత్తి చేయాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను సర్వేలో భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే గొప్పగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. సర్వేపై కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలోని అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో చీఫ్ సెక్రెటరీ శాంత కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా.. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కులగణన ఈనెల 6 నుంచి ప్రారంభమైంది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సర్వేలో భాగంగా ఇన్యుమరేటర్లు సేకరిస్తారు. అయితే మొదటి రెండు రోజులు కూడా అధికారులు, సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంతికించి సమగ్ర కుటుంబ సర్వే గురించి ప్రజలకు వివరిస్తారు. ఆ తర్వాత నేటి (నవంబర్ 9) పూర్తి స్థాయిలో సమగ్ర సర్వేను మొదలుపెట్టనున్నారు. సర్వేలో మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబ సమాచారం సేకరణ ఉంటుంది. అందులో 56 ప్రధాన ప్రశ్నలు కాగా.. మరో 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి. రెండు పార్టులుగా పార్టు-1, పార్టు-2గా ఎనిమిది పేజీల్లో సర్వే పత్రాలను సిద్ధం చేశారు. పార్టు-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు ఉంటాయి. సర్వేలో సాధారణ, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, రాజకీయ, కుల సమాచారం సేకరణ ఉంటుంది. పార్టు-2లో కుటుంబ వివరాలను సేకరిస్తారు. ఇందులో మొత్తం 17 ప్రశ్నల్లో ఏడు ప్రధాన ప్రశ్నలు ఉండగా, మిగిలినవి అనుబంధ ప్రశ్నలు ఉండనున్నాయి. సర్వే సందర్భంగా ఫొటోలు తీయడం - పత్రాలు తీసుకోవడం లాంటివి ఉండవు. కుటుంబం మొత్తం ఉండాల్సిన అవసరం లేదు. డిసెంబర్ 8 వరకు సర్వే పూర్తి అవనుంది. డిసెంబర్ 9న ప్రభుత్వానికి రిపోర్ట్ అందజేస్తారు. అలాగే కుటుంబ సర్వే కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సర్వే కోసం 80 వేల మంది ఇన్యుమరేటర్లు, 18 వేల మంది సూపర్ వైజర్లకు శిక్షణ ఇచ్చారు. గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18,723 మంది ఇన్యుమరేటర్లు, 1870 మంది సూపర్‌వైజర్లను ప్రభుత్వం నియమించింది.

# హుజూరాబాద్‌లో ఉద్రిక్తత

అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే పాడి కౌశిక్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హుజురా బాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కౌశిక్ రెడ్డి ధర్నా చేపట్టారు. అనుమతి లేకుండా వందలాది ఒక్కసారిగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకోవడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యేతో సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆయన్ను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. దళిత బంధు రాని వారంతా దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. అయితే రెండో విడత దళిత బంధు ఇవ్వాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే ధర్నా, రాస్తారోకోకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దఎత్తున దరఖాస్తుదారులతో కలిసి హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్దకు ఎమ్మెల్యే చేరుకున్నారు. వారితోపాటు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. అయితే వారిని అడ్డుకునేందుకు హుజురాబాద్, జమ్మికుంట సీఐలు, ఎస్ఐలు తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితిని అదుపు చేసేందుకు దళిత బంధు లబ్ధిదారులతోపాటు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు వ్యాన్‌లో ఎక్కించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో వారి మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు అతన్ని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే ఆందోళనకారులను వ్యానులో ఎక్కించి స్టేషన్‌కు తరలించారు. అయితే మహిళా పోలీసులు లేకపోవడంతో మహిళా ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసేందుకు వెనకడుగు వేశారు. అనంతరం మహిళా కానిస్టేబుళ్లను పిచిలించి రోడ్డుపై భైఠాయించిన వారిని అదుపులోకి తీసుకున్నారు.

# నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ పనుల్లో భారీ అవినీతి

● కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ కేటీఆర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు అప్పగించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లిఫ్ట్ ద్వారా రేవంత్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా పంచారు. ఎల్ అండ్ టీ, ఎన్‌సీసీ(నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ) లాంటి కంపెనీలను కాదని ఎక్కువ కోట్ చేసిన మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలా కట్టబెడుతారు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదానికి కారణమైన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టాల్సింది పోయి మేఘాకే ఈ ప్రాజెక్టును గిఫ్ట్‌గా ఇచ్చారు. కాంగ్రెస్ ఖజానా నింపుకునేందుకు తెలంగాణను ఏటీఎంగా వాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే రూ. 4,350 కోట్ల ప్రజాధనాన్ని కొందరికి అప్పగించారు. ఈ అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. అయితే మొదట టెక్నికల్ బిడ్స్ తెరిచి నిర్మాణ సంస్థల అర్హతలు, సాంకేతిక అంశాలను అధికారులు పరిశీలించారు. ఎల్ అండ్ టీ, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనర్హతకు గురైనట్లు అధికారులు తెలిపారు. ప్రైస్ బిడ్స్ తెరవగా మిగిలిన రెండు సంస్థలు ఒక్కో ప్యాకేజీ దక్కించుకున్నాయి. మొదటి ప్యాకేజీ కింద రూ. 1,134.62 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.9 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్-1గా నిలిచింది. 4.85 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్-2గా నిలిచింది. రెండో ప్యాకేజీ కింద రూ. 1,126.85 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.95 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్-1గా, 4.80 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్-2గా నిలిచాయి

**దళితబంధు అడిగితే దాడి చేస్తారా..?** ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్న కేటీఆర్ దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు.

**దళితబంధు అడిగితే దాడి చేస్తారా..?** ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారు. దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులు ఎవరూ భయపడరు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు

# రాష్ట్రంలో సమస్యలను పట్టించుకోరా

సీఎం, మంత్రులపై హరీష్ ఫైర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మరోసారి విరుచుకుపడ్డారు. సీఎం, మంత్రుల రాష్ట్రాల పర్యటనలపై పలు వ్యాఖ్యలు చేశారు. పాలనను గాలికొదిలేసి పక్కరాష్ట్రాలకు వెళు తున్నారంటూ మండిపడ్డారు. అలాగే మంత్రులు వారి సొంత శాఖలపై నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని కామెంట్స్ చేశారు. మంత్రులు ఉత్తమ్, భట్టి విక్రమార్క, సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని సమస్యలను గాలికి వదిలేసి వేరే రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా సీఎం, మంత్రులపై ఫైర్ అయ్యారు హరీష్ రావు. పాలనను వదిలి ముఖ్యమంత్రి, మంత్రులు పక్క రాష్ట్రాల పర్యటనలు చేస్తున్నారని మండిపడ్డారు. పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ సొంత జిల్లాలోనే వడ్ల కొనుగోళ్ళు జరగవన్నారు. బిల్లులు విడుదల చేయడం లేదని గ్రామ పంచాయతీ కార్యాలయం తాకట్టు పెట్టే పరిస్థితి వచ్చినా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క పట్టించుకోవడం లేదని విమర్శించారు. మంత్రి సీతక్క జిల్లాలోనే మద్దతు ధరకు పత్తి అమ్ముకోలేక రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నా కనికరించరని వ్యాఖ్యలు చేశారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగి గురుకులాల్లో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడరన్నారు. రాష్ట్రంలో ఇన్ని సమస్యలు అంటే.. ఇవేవీ పట్టనట్లు, రాష్ట్ర ప్రజలకు సమస్యలే లేనట్లు.. ముఖ్యమంత్రి సహా మంత్రులు పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి పయనమయ్యారని దుయ్యబట్టారు. పాలన గాలికి వదిలి ఝూర?ండ్ ఎన్నికల ప్రచారానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేరళకు మంత్రి సీతక్క, మహారాష్ట్రకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యూ కట్టిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గారడి మాటలు చెప్పేందుకు గాలి మోటార్లు వేసుకుని బయల్దేరిన ముఖ్యమంత్రి, మంత్రుల్లారా.. మీరు చెప్పిన మార్పు అంటే ఇదేనా అంటూ హరీష్ రావు ఎక్స్‌లో పోస్టు చేశారు.




# పేద విద్యార్థుల చదువును పట్టించుకోరా?

● కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు ● మూసీ ప్రక్షాళనుక రూ.1లక్షా 50 వేల కోట్లు ● బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.5వేల కోట్లు చెల్లించలేరా..? ● స్కాలర్ షిప్స్, ఫీజులు చెల్లించక పోవడం దుర్మార్గం ● వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః మూసీ ప్రక్షాళనకు రూ.1లక్షా 50 వేల కోట్లను కేటాయించిన ప్రభుత్వం పేద విద్యార్థులు ఫీజ బకాయిలు రూ.5వేల కోట్లు చెల్లించలేరా అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఆయా కళాశాలల యాజమాన్యం విద్యార్థుల పై ఒత్తిడి తేవడంతో విద్యార్థులు మానసిక వేదనకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాష్ట్రంలో వివిధ కాలేజీ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థుల గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు చెల్లించాలని రాష్ట్ర బీసీ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ విద్యార్థుల ఫీజులు, స్కాలర్ షిప్ లు ఇవ్వకపోవడం పట్ల ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాంట్రాక్టర్ల బిల్లు పాస్ చేస్తున్నారు కానీ చదువుకునే విద్యార్థుల స్కాలర్‌షిప్ లు, ఫీజులు చెల్లిందారని ప్రశ్నించారు. స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు 4వేల కోట్లు తక్షణమే చెల్లిందాలని కోరారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత కోర్సులలో సీట్లు వచ్చిన చదవలేక పోతున్నారు. అలాగే ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. విదేశీ విద్యకు పోలేక పోతున్నారు. ఫీజులు కట్టి సోమత లేని వారు. ఈ స్కీం యున్నదని చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం మొదటి ప్రాధన్యత ఇచ్చి బడ్జెటు విడుదల చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెండు దశలలో బడ్జెట్ విడుదల చేయాలని కృష్ణయ్య సూచించారు. కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్పు సంవత్సరానికి 5500 రూపాయలు చెల్లిస్తే అవి ఎక్కడ సరిపోతాయని కృష్ణయ్య ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో సంవత్సరానికి 20వేల రూపాయలు, కర్ణాటక రాష్ట్రంలో 15వేల రూపాయలు స్కాలర్షిప్పు ఇస్తి కాలేజీ కోర్సులు చదువుతున్నవిద్యార్థులకు వద్దపీట వస్తే ఇక్కడ మన రాష్ట్రంలో అనేక వాగ్దానాలు చేసే అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ 5500 ఇస్తి ఎక్కడ సరిపోతాయి. అందుకే డిగ్రీలు చదువుకుంటున్న విద్యార్థులకు 5500 నుండి 20 వేలకు పొందాలని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ 12 సంవత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన స్కాలర్ షిప్ లు కొనసాగిస్తున్నారు. ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు, నూనెలు, పప్పులు, కూడాయలు అన్ని ఆహార వస్తువుల ధరలు రెండు రెట్లు - మూడు రెట్లు పెరిగాయి. ఇలా పరగడంతో హాస్టల్ మరియు గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారు. ధరలు పెరుగడంతో హాస్టల్ "మెను" పాటించడానికి డబ్బులు సరిపోవడంలేదని గుడ్లు, పండ్లు తగ్గించారు, మరల హాస్టల్ విద్యార్థుల కష్టాలు ప్రారంభమయ్యాయి. హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గం. సంబంధిత కమిషనర్లు ఒకనాడు కూడా హాస్టళ్ళను సందర్శించి విద్యార్థుల సాదక బాధకాలు తెలుసుకోవడం లేదు. మనం పోరాడకపోత మన హాస్టళ్ళ పరిస్థితి మెరుగుపడి అవకాశం లేదన్నారు. ఉద్యోగుల జీతాలు రెండు సార్లు పెంచారు. శాసనసభ్యుల, మంత్రుల జీతాలు మూడురెట్లు పెంచారు. వృద్ధాప్య పెన్షన్లను ఐదు రెట్లు పెంచారు. కానీ ఎస్సీ/ఎస్టీ/మైనార్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు పెంచలేదు. ప్రస్తుతం ఇస్తున్న స్కాలర్ షిప్ లు 12 సంవత్సరాల క్రితం నిర్ణయించారు. అప్పటి పెంపుదల కూడా శాస్త్రీయంగా లేదు. యూనివర్సిటీ విద్యార్థులు మెస్ బిల్లు రూ? 2800/- లు వస్తుంటే స్కాలర్షిపు రూ 1500 లు మంజూరు చేస్తున్నారు. పైగా ఈ మధ్యకాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పెరిగిన దేవల ప్రకాల స్కాలర్ షిప్‌లను పెంచాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుజ్జ సత్యం, నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్, సి.రాజేందర్, మోడీ రాందేవ్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.

# మూసీ యాత్ర కాదు.. జిల్లాలలో పర్యటించాలి

సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హితవు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః యాదాద్రి జిల్లాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటిస్తున్నారు. పోచంపల్లి మండలం గౌస్ కొండ, రేవనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి.. కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కిషన్ రెడ్డికి తమ సమస్యలు చెప్పుకున్నారు. కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతుంది.. హమాలీల కొరత ఉంది.. ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించడం లేదు.. బస్తాలు, తర్పలిన్, సూతిల్ కూడా లేవని కిషన్ రెడ్డికి రైతులు చెప్పారు. ధాన్యం కొనుగోలుకు కేంద్రం అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది.. ధాన్యం కొనుగోలు చేసినందుకు.. రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ ఇస్తున్నాం అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రైతులకు చెప్పారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ తన పర్యటనకు రాకపోవంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన టూర్‌కు ఎందుకు రాలేదని కలెక్టర్‌ను కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు ఎందుకు ఆలస్యం అవుతుందని, త్వరగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం.. రేవనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కిషన్ రెడ్డి మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అధికార కాంగ్రెస్ గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. రైతు డిక్లరేషన్ హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు. 500 వందల బోనస్.. ఓ బోగస్.. బోనస్ విషయంలో రైతులకు భరోసా లేదన్నారు. 11 నెలలు గడుస్తున్నా రైతు రుణ మాఫీ కాలేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళనపై ప్రభుత్వమే గందరగోళంలో ఉంది.. మూసీ యాత్ర కాదు సీఎం చేయాల్సింది.. కల్లాల్లో పర్యటించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గతంలో కేసీఆర్.. ప్రస్తుతం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. పలు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో హామీలు అమలు చేశామని కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేస్తుంది.. తెలంగాణలో ఏం సాధించారని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో చేస్తున్నారని సీఎంపై విమర్శలు గుప్పించారు. నిన్నటి సభలో ముఖ్యమంత్రి భాషా సరిగ్గా లేదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుంది.. 93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రం కొనుగోలు చేస్తుంది.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో కూడా రైతులకు న్యాయం చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీకి నాయకత్వ లక్షణాలు, చిత్త శుద్ధి ఉంటే.. తెలంగాణలో రైతు కల్లాలోకి రావాలన్నారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు

# ఉత్తరాదిన హిందుత్వ మంత్రం

● దక్షిణాదిన ఓబీసీ తంత్రం ● తెలంగాణాలో హిందూత్వంతో పాటే బీసీ వాదం
● దక్షిణాదిన విస్తరించేందుకు పలు రకాల వ్యూహాలు ● తెలంగాణలో ఇప్పటికే దళిత, బీసీ వర్గాలపై నజర్
● ఒకప్పుడు అగ్రవర్ణాల పార్టీగా ముద్ర ● నేడు అణగారిన వర్గాల ఓట్లను టార్గెట్ చేస్తున్న కమల దళం



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: దేశంలో ఒక్కో రాష్ట్రంలో అధికారాన్ని కైవశం చేసుకుంటూ కమల దళం ముందుకు దూసుకెళ్తోంది. ఒకప్పుడు భారతీయ జనతా పార్టీ అంటేనే హిందూత్వ పార్టీగా ప్రజల్లో చెరగని ముద్ర. అగ్రవర్ణాల పార్టీగా పేరు మోసిన బిజేపీ ఇప్పుడు దాన్ని తుడిచి వేసుకునే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. పూర్తిగా ఆ మరకను తుడిచి వేయడమో, పదవుల్లో వారిని పక్కన పెట్టడమో కాదని కమలం దళాలు వెల్లడిస్తున్నాయి. మెజార్టీ ప్రజల పక్షాన చేరేందుకు వ్యూహాన్ని మార్చినట్లుగా స్పష్టం చేస్తు న్నాయి. ఇప్పటికే దేశ వ్యాప్తంగా ఓబీసీ నినాదాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్, అధికార బీజేపీతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టీలు ఎత్తుకున్నాయి: కానీ వాటిని అధికారంలో ఉన్నప్పుడు ఏపార్టీ కూడా అమలు చేసిన దాఖలాలు లేవని ఒక పార్టీపై మరొక పార్టీ దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ తన పంథాను మార్చేందుకు దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లోని పరిస్థితులు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నాయి. స్థానిక సమస్యలకి అధిక ప్రాధాన్యతను ఇస్తూ అక్కడి ప్రజలను ఆకట్టుకునేలా ప్రయత్నిస్తోంది. హిందూత్వానికి ఏకపక్షంగా ఓట్లు రాని, గెలిచే పరిస్థితులు లేని దగ్గర అక్కడ మెజార్టీ వర్గాలకు దగ్గర అయ్యే వ్యూహాన్ని అమలు చేస్తోంది. దేశ వ్యాప్తంగా 55 శాతానికి పైగా ఓబీసీలు ఉండటంతో ఆర్గాన్ని దగ్గనికి తీస్తూ ఓట్లు రాబట్టేలా ప్లాప్ చేస్తోంది. ఇప్పటికి కొన్ని రాష్ట్రాల్లో ఈ వ్యూహంలో బీజేపీ సక్సెస్ అయ్యింది. తాజాగా జరిగిన హర్యానాలో ఆర్థిక బలమైన జాట్లను దూరం చేసుకున్న బీజేపీ, కేవలం ఓబీసీ, దళితుల అండతో అధికా రాన్ని చేజిక్కించుకుంది. నోటిఫికేషన్కు ముందు ఓబీసీలకు అనుకూలంగా కొన్ని కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఇప్పుడు కులగణన కూడా చేసేందుకు బీజేపీ సిద్ధపడుతోంది త్వరలోనే జనగణనలో కుల గణను చేసేందుకు ప్రకటన సైతం వెలువడే అవకాశాలున్నట్లుగాటోన్ ప్రకున సైతం కేంద్రం వెల్లడించే ఛార్జ్ ఉన్నట్లుగా సమాచారం కార్జంలోనూ ఓలిసితో పాటు ఆదివాసి వర్గాలను దగ్గరకు తీస్తుంది. అభ్వన అదవానీం నేతగా ఉన్న వంపు సోరెన్ ను ముందుంచింది. ఇలా ఏ రాష్ట్రంలో ప్రధానం చూసే వారు ఉపటారో.. వారినే ముం అందుకు నుంచి ఓట్లను రాబట్టేందుకు, వర్గాలను పార్టీ ఓటర్లుగా మార్చుకునేందుకు పక్కా ప్లాన్తో ముందుకు వెళ్తుంది. ముఖ్యంగా తెలంగాణపై బీజేపీ అగ్రనాయత్వం దృష్టి సారించనుంది. బీజేపీ ఇప్పటికే తెలంగాణలో బీజేపీ బలం పుంజుకుంది ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. భారీ స్థాయిలో ఓటు బ్యాంకును పెంచుకుంది. రామన్న రోజుల్లో అధికారమే కారును లక్ష్యంగా ముందుకు వెళ్లనుంది. ఇప్పటికే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నినాదంతో ఎన్నికల బరిలోకి దిగింది. దాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేలా వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. తెలంగాణలో 54శాతం మంది బీసీలు. బీసీలు విశ్వసించేది జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్యను. ఆయన గత 50 ఏళ్లకు పైగా ఉద్యమాలతో ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఒక్క బీసీ సామాజిక వర్గానికే కాక..దళిత, మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదల పక్షాన ఎన్నో పోరాటాలను చేసి ఆయా ప్రభుత్వాలని గడ గడలాడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలుగు రాష్ట్రాల్లో హాస్టళ్లు, గురుకులాలను ఏర్పాటు చేయించిన ఘనత ఆయనదే. అధికారంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా ప్రజల పక్షాన పోరాటం చేసి, ఆయా డిమాండ్ల సాధనకై కృషి చేశారు. ఆయన ఆర్ఎస్ఎస్‌లో కూడా పనిచేశారు.



## జనావళిని ఏకీకృతం చేసే

# కార్తీక వనభోజనాలు

- నాడు ఆరోగ్యం, ఆనందంలకు ప్రతీకలు
- నేడు కులాల పేరుతో విడివిడి భోజనాలు



కార్తీక మాసం వచ్చిందంటే దక్షిణ భారతదేశంలో హడావుడి, సందడి మొదలవుతుంది. నదీ స్నానాలు, ఉసిరి చెట్ల కింద వన భోజనాలు చేయడం జరుగుతుంది. కార్తీక మాసంలో వర్షాకాలం పోయిన తరువాత ఇటు వానలు లేకుండా, అటు చలి ఎక్కువ లేకుండా ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. పురాణాల ప్రకారం కార్తీక పౌర్ణమి రోజున నైమిశారణ్యంలో మునులందరూ సూత మహర్షి సమక్షంలో శ్రీహరి ప్రతిమను ప్రతిష్టించి ఉసిరికాయలతో పూజించి భోజనాలు చేయడంతో ఈ ఆచారం ప్రారంభమైంది. ఒకప్పుడు బంధువులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారు అందరూ కలిసి దగ్గరలోని అటవీ ప్రాంతంలో కి వెళ్లి ఉసిరి చెట్ల కింద కార్తీక భోజనాలు చేసేవారు. ఇంటి నుంచి రకరకాల పిండి వంటలు, తీపి పదార్థాలు తెచ్చుకోవడమో లేదా అక్కడే అందరూ కలిసి వండుకొని తినడమో చేసేవారు. మరిన్ని వివరాలలోకి వెళితే...





## కార్తీక వనభోజనాలు సరదా కోసం కాదు

కార్తీకమాసం రాగానే సందడే సందడి. ఓ వైపు ఆధ్యాత్మిక వాతావరణం మరోవైపు వనభోజనాల పేరుతో సమారాధనలు. ఇంతకీ వనభోజనాలు కార్తీకమాసంలోనే ఎందుకు చేయాలి..అదికూడా ఉసిరి చెట్టుకిందే అని ఎందుకు ప్రత్యేకంగా చెబుతారు. ఉసిరి చెట్టును ధాత్రిచెట్టు అంటారు. క్షమాగుణానికి ప్రతీక అయిన ఉసిరిచెట్టును లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. లక్ష్మీదేవి ఎక్కడుందో శ్రీ మహావిష్ణువు కూడా అక్కడే ఉంటాడు. అందుకే ఉసిరి చెట్టు దగ్గర భోజనం చేస్తాం. కార్తీక పౌర్ణమినాడు నైమిశారణ్యంలో మునులందరూ సూతమహర్షి ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నట్లు లిఖితమైంది.

## కార్తీక మాసంలో వన భోజనాలకు ఎంతో ప్రాధాన్యం

కార్తీక మాసంలో వన భోజనాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం , ఆరోగ్య సందేశాన్ని కార్తీక వనభోజనాలు మనకు చాటిచెబుతున్నాయి. దేశ సంస్కృతి , సంప్రదాయాలను , హైందవ ధర్మ మార్గాన్ని అనుసరించి అనాదిగా వస్తున్న ఎన్నో పర్వదినాలను మనం పాటిస్తూ వస్తున్నాం. ఇందులో భాగమే కార్తీక మాసంలో జరుపుకునే వన సమారాధన కార్యక్రమం. దీనినే కార్తీక వన భోజనాలుగా పేర్కొంటారు.

## భారతీయ ఆయుర్వేదంలో వృక్ష జాతికి ఉన్న ప్రాముఖ్యత

భారతీయ ఆయుర్వేదంలో వృక్ష జాతికి ఉన్న ప్రాముఖ్యత అందరికీ తెలిసిన విషయమే. అందుకే మంచు కురిసే సమయంలో ఉసిరి చెట్టు కింద విష్ణువును పూజించి , వండిన ఆహారాన్ని ఆ చెట్టు కిందే ఆరగిస్తే కార్తీక మాసంలో గొప్ప పుణ్యఫలం దక్కుతుందని కార్తీక పురాణం చెబుతోంది. ప్రత్యేకించి ఆదివారాలు , ఇతర సెలవు దినాల్లో కార్తీక వన భోజనాలు సమీప ఉద్యాన వనాలలో , తోటల్లో , నదీ ప్రాంతాలు , సముద్ర తీర ప్రాంతాల్లో జరుపుకుంటారు. కేవలం భోజనాలకే పరిమితం కాకుండా ఆట , పాట కబుర్లకు ఇది చక్కటి వేదిక. పిల్లలు , పెద్దలలో ఉన్న సృజనాత్మకతను తట్టిలేపే క్రీడలు , నృత్యాలు , సంగీత కచేరీలు నిర్వహించడానికి మంచి అవకాశం. వనభోజనాల మధుర స్మృతులు జీవితాంతం గుర్తుండిపోతాయి. మానవ మనుగడకు వనాలు చేసే మేలు అంతా ఇంతా కాదు. భవిష్యత్ తరాలకు కూడా మేలు చేకూర్చే వృక్షజాతిని సంరక్షించాలనే నిగూఢ సందేశాన్ని వనసమారాధన అందిస్తోంది.

## కృష్ణుడి వన భోజనం

ఎవరూ మరచిపోలేనంత గొప్ప వన భోజనం చేసినవాడు శ్రీకృష్ణ పరమాత్ముడు. బలరాముడు , ఇతర స్నేహితులతో – ఓరేయ్ , రేపు మనమందరం వనభోజనానికి వెళుతున్నాం రా ! అన్నాడు. వాళ్ళు రోజూ వెళ్ళేది ఆ వనానికే. ప్రతి రోజూ మధ్యాహ్నం ఆహారం తినేది కూడా అక్కడే. అలాంటి వాళ్లకు కొత్తగా వన భోజనం ఎందుకు ? ఎందుకంటే – వన భోజనం ఎలా ఉంటుందో రుచి చూపించాలనేది ఆయన ఉద్దేశం. అందరూ పొద్దున్నే లేచారు. గోపాల బాలురకి ఉండే లక్షణం ఏమిటంటే , వాళ్ళు ఉదయం స్నానం చేయరు. సాయంకాలం వచ్చి స్నానం చేస్తుంటారు. అందుకే వారు ఎప్పుడూ చద్ది అన్నమే తింటారు. ప్రతి రోజు మాదిరిగానే అన్నం మూటకట్టుకొని వన భోజనానికి వెళ్దాం పదండి అని బయలుదేరారు.

## అక్కడ కృష్ణుడు చూపించిన లీలలు ఒకటా రెండా

అందుకే వనం అంటే బ్రహ్మం కాబట్టి.. బ్రహ్మాన్ని అరిగించడం.. అంటే కృష్ణభగవానుడి లీలల్ని ఆస్వాదించటమే వన భోజనం. ఆ వన భోజనంలో ఏ అర మరికలూ లేవు. గోపాలురు కృష్ణుడితో తాదాత్మ్యత పొందారు. మనం కూడా వనంలోకి వెళ్ళి ఆ ఉసిరి చెట్టు కింద , తులసి బృందావనంలో చక్కగా వంట చేసుకుని , పరమేశ్వరుడికి మహా నైవేద్యం పెట్టి , అందరూ ఒక్కటిగా నిలబడి అన్నం తిని , ఆ ప్రకృతి అనుగ్రహాన్ని , పరమాత్మ అనుగ్రహాన్ని పొంది ఇంటికి తిరిగి రావడానికి వన భోజనమని పేరు. వనభోజనం ఎందుకు నిర్దేశించారో అందుకే చేయాలి. చేయకూడని పనుల కోసం వన భోజనాలకు వెళ్లకూడదు.

## ముక్తికే కాదు సమైక్యతకు, చక్కని ఆరోగ్యానికి

ఇలా చేయడం వలన ఆయా వృక్షాల మీదుగా వచ్చే గాలులు , ముఖ్యంగా ఉసిరిక వృక్షం నుంచి వచ్చే గాలి శరీరారోగ్యానికి ఎంతో ఉపయుక్తమని ఆయుర్వేద వైద్య విధానంలో చెప్పడం జరిగింది. ఈ ఉసిరి చెట్టునే ధాత్రీ వృక్షం , ఆమలక వృక్షం అంటారు. అందుకే ఈ వనభోజనానికి ధాత్రి భోజనం అని పేరు కూడా ఉంది. ధాత్రీ వృక్షాల నీడన అరటి ఆకుల్లో కానీ , పనస ఆకుల్లో కానీ పలు వృక్ష జాతులున్న వనంలో ప్రధానంగా ఉసిరి చెట్టు కింద భక్తితో భుజిస్తే అశ్వమేధ యాగ ఫలం సిద్ధిస్తుందని వేద , పురాణాల వచనం.

## ఉసిరి చెట్టుకింద ఎందుకు భోజనం చేయాలి

ఇది తెలుసుకోవాలంటే మనం రెగ్యులర్ గా తీసుకుంటున్న భోజనం గురించి కొన్ని విషయాలు తెలుసుకోవాలి. సమయం దాటాక తినడం, అతిథికి –బ్రహ్మచారికి పెట్టకుండా తినడం, బయటనుంచి తీసుకొచ్చి తినడం, నైవేద్యం పెట్టకుండానే తినడం..ఇలా భోజనాన్ని 9 రకాలుగా విభజిస్తారు. రెగ్యులర్‌గా తీసుకనే భోజనాల్లో రెండే రెండు ఆమోద





యోగ్యం.. వాటిలో ఒకటి ఇంట్లో వండుకుని తినేది, మరొకటి ఆలయాల్లో సంతర్పణ సమయంలో తినేది. ఇవి కాకుండా నిత్యం తింటున్న ఆహారం మొత్తం అసాక్షి భోజనమే. పైగా నడుస్తూ తినడం, మాట్లాడుతూ తినడం, మంచంపై కూర్చుని తినడంతో ఆ ఆహారంతో పాటూ శరీరంలోకి కలిపురుషుడు ప్రవేశిస్తాడు. అందుకే కార్తీకమాసంలో శ్రీమహాలక్ష్మి, విష్ణుమూర్తి స్వరూపంగా భావించే ఉసిరిచెట్టుకింద భోజనం చేయడం వల్ల ఈ దోషం తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని చెబుతారు. అందుకే ఇలాంటప్పుడు సహపంక్తి భోజనాలు చేస్తారు. పరబ్రహ్మ స్వరూపం అయిన అన్నం ముందు అందరూ సమానమే అని చెప్పడమే వనభోజనాల ముఖ్య ఉద్దేశం. కార్తీక మాసంలో వన భోజనాల వల్ల ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం , ఆరోగ్యం అనే సందేశం కూడా ఉంది కార్తీక పౌర్ణమి రోజు నైమిశారణ్యంలో మునులంతా సూతమహర్షి ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నట్లు 'కార్తీక పురాణం"లో ప్రస్తావించారు. భారతీయ ఆయుర్వేదంలో వృక్ష జాతికి ఎంతో ప్రాముఖ్యతనిస్తాం. అందుకే ఈ వనభోజనానికి ధాత్రి భోజనం అని పేరు కూడా ఉంది. ఉసిరిచెట్టు మూలంలో శ్రీహరి, స్కంధంలో రుద్రుడు, ఊర్ధ్వంలో బ్రహ్మ, శాఖలలో సూర్యుడు, ఉపశాఖలలో దేవతలు ఆశ్రయించి ఉంటారు. ముక్తికే కాదు సమైక్యతకు, చక్కని ఆరోగ్యానికి వనభోజనం కార్తీక మాస పూజా విధుల్లో ముఖ్యమైనది. కార్తీక మాసంలో వనభోజనం ఆచరించడం ఆధ్యాత్మిక, సామాజిక భావనలను పెంచుతుంది. ముక్తికే కాదు సమైక్యతకు, చక్కని ఆరోగ్యానికి దోహదపడుతాయి. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతాయి. వన భోజనం అంటే పచ్చటి ఆకుల మధ్య ప్రకృతిలో మమేకమై ప్రకృతికి నివేదించే అందరూ కలిసి ఆనందంగా ఆరగించడం. ఆ తరువాత అందరూ కలిసి వండిన పదార్థాలను దేవునికి నివేదించి ఉసిరిక, అశ్వత్థ, బిల్వ తదితర వృక్షాల నీడలో సామూహింగా భోజనం చేస్తారు. ఇలా చేయడం వలన ఆ యా వృక్షాల మీదుగా వచ్చే గాలులు, ముఖ్యంగా ఉసిరిక వృక్షం నుంచి వచ్చే గాలి శరీరారోగ్యానికి ఎంతో ఉపయుక్తమని ఆయుర్వేద వైద్య విధానంలో చెప్పడం జరిగింది. ఈ ఉసిరి చెట్టునే ధాత్రీ వృక్షం, ఆమలక వృక్షం అంటారు. అందుకే ఈ వనభోజనానికి ధాత్రి భోజనం అని పేరు కూడా ఉంది.

## పెడధోరణులు

నేడు ఆర్థిక సంబంధాలు, కుల సంబంధాలు పెరిగిపోయాయి. కుల సంఘాల పేరుతోనే కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతోంది. ఈ వన భోజనాలలో రాజకీయ నాయకులు పాల్గొనడం వలన అవి రాజకీయ వేదికలుగా మారిపోతున్నాయి. ప్రజల మనసులలో కుల, రాజకీయ భావజాలం నాటుకొని విద్వేషాలు పెరుగుతున్నాయి. ఈ కుల సంఘాల కార్తీక వన భోజనాలలో 'కులం కత్తి లాంటిది, మతం మత్తు లాంటిది' అనే వామపక్షవాదులు కూడా పాల్గొనడం విచిత్రం. రోజూ పనుల ఒత్తిడి, ఆవేశపూరిత జీవితం నుంచి తాత్కాలిక ఉపశమనం కొరకే ఈ వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని గుర్తించాలి. పిల్లలు, పెద్దలు అందరూ కలిసి జరుపుకునే ఒక వేడుకగా భావించాలి. అంతే తప్ప కుల, రాజకీయ విభేదాలకు తావు ఇవ్వకూడదు.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో, 9391618181**







# నీరజ్ చోప్రాకు కొత్త కోచ్

భారత స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రాకు కొత్త కోచ్ వచ్చాడు. ప్రముఖ జావెలిన్ లెజెండ్ జాన్ జెలెజ్నీ నీరజ్‌కు కోచ్‌గా బాధ్యతలు అందుకున్నాడు. ఇకపై ఈ బల్లెం వీరుడు జాన్ బెలెజ్నీ దగ్గర శిక్షణ తీసుకోనున్నట్లు తెలిపాడు. గత అయిదేళ్లుగా నీరజ్ చోప్రాకు క్లాస్ బార్టోనీజ్ శిక్షణ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే కుటుంబ కారణాలతో కోచ్ బాధ్యతల నుంచి 75 ఏళ్ల బార్టోనీజ్ తప్పుకున్నాడు. కోచ్‌గా బార్టోనీజ్ తప్పుకోవడంపై నీరజ్ చోప్రా భావోద్వేగానికి గురయ్యాడు. తాను ఆటగాడిగా, వ్యక్తిగా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి బార్టోనీజ్ కోచ్‌గా ఎంతో కృషి చేశారని చెప్పాడు. గాయంతో ఇబ్బంది పడిన రోజుల్లో, ఎత్తుపల్లాలో తనకు ఎంతో అండగా నిలిచారని నీరజ్ చోప్రా పేర్కొన్నాడు. బార్టోనీజ్ శిక్షణలో నీరజ్ చోప్రా ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచాడు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం, పారిస్ ఒలింపిక్స్‌లో రజతం సాధించాడు. అంతేగాక ప్రపంచ ఛాంపియన్‌గా, డైమండ్ లీగ్ ఛాంపియన్‌గా నిలిచాడు. కాగా, కోచ్ బాధ్యతలు అందుకున్న జాన్ బెలెజ్నీ జావెలిన్‌లో ప్రపంచ రికార్డులు నమోదుచేశాడు. 1992, 1996, 2000 ఒలింపిక్స్‌లో బెలెజ్నీ పతక విజేతగా నిలిచాడు. జెకియా లెజెండ్ బెలెజ్నీ 1996లో జర్మనీలో 98.48 మీటర్లు బల్లెం విసిరి వరల్డ్ రికార్డు నెలకొల్పాడు. కాగా, బెలెజ్నీ నుంచి శిక్షణ పొందడంపై నీరజ్ ఉత్సుకతతో ఉన్నాడు. తన కెరీర్‌లోని ఓ ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నాడు. కాగా, నీరజ్ చోప్రా మెరుగైన సాధన కోసం ఈనెలాఖరులో దక్షిణాఫ్రికా వెళ్లనున్నాడు. వచ్చే ఏడాది పోటీల కోసం దక్షిణాఫ్రికాలోని పాచ్‌ఫ్స్ట్రోమ్‌లో నీరజ్ 31 రోజుల పాటు శిక్షణ తీసుకోనున్నాడు. టోక్యో, పారిస్ ఒలింపిక్స్‌కు ముందు కూడా పాచ్‌ఫ్స్ట్రోమ్‌లోనే నీరజ్ శిక్షణ తీసుకున్నాడు.

# సంజు శాంసన్ నయా చరిత్ర

**• రోహిత్ ఆల్‌టైమ్ రికార్డు సమం**






దక్షిణాఫ్రికాతో జరుగుతున్న నాలుగు టీ20ల సిరీస్‌ను భారత్ ఘనంగా బోణీ కొట్టింది. శుక్రవారం దర్బన్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో టీమిండియా 61 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి సఫారీలను చిత్తు చేసింది. మొదట భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 202 పరుగులు చేసింది. సంజు శాంసన్ (107బీ 50 బంతుల్లో, 7 ఫోర్లు, 10 సిక్సర్లు) సెంచరీతో చెలరేగాడు. తిలక్ వర్మ (33బీ 18 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), సూర్యకుమార్ యాదవ్ (21బీ 17 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) పరుగులు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో కొయెట్జీ మూడు వికెట్లు, మార్కో జేన్సన్, కేశవ్ మహరాజ్, పీటర్, క్రుగర్ తలో వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా 17.5 ఓవర్లలో 141 పరుగులకే కుప్పకూలింది. హెన్రిచ్ క్లాసెన్ (25బీ 22 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్ చెరో మూడు వికెట్లు, అవేశ్ ఖాన్ రెండు, అర్ష దీప్ సింగ్ ఒక్క వికెట్ తీశారు. శతకంతో కదం తొక్కిన సంజు శాంసన్ పలు రికార్డులు బద్దలుకొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా రెండు సెంచరీలు సాధించిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. ఓవరాల్‌గా నాలుగో బ్యాటర్ శాంసన్. అతని కంటే ముందు గుస్తావ్ మెకియాన్, రొసోవ్, ఫిల్ సాల్ట్ ఈ ఘనత సాధించారు. ఇక భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా టీ20ల్లో అత్యధిక స్కోరు సాధించిన ప్లేయర్‌గా శాంసన్ చరిత్రకెక్కాడు. అంతకుముందు ఈ రికార్డు డేవిడ్ మిల్లర్ (106 నాటౌట్) పేరిట ఉండేది. రోహిత్ శర్మ ఆల్‌టైమ్ రికార్డును కూడా సంజు శాంసన్ సమం చేశాడు. ఓ టీ20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన భారత బ్యాటర్‌గా రోహిత్ సరసన సంజు శాంసన్ నిలిచాడు. 2017లో ఇండోర్ వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో హిట్ మ్యాన్ 10 సిక్సర్లు బాదాడు. ఇప్పుడు ఈ రికార్డు దర్బన్‌లో శాంసన్ సమం చేశాడు. ఇక భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా టీ20ల్లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా శాంసన్ మరో ఘనత సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు సూర్యకుమార్ యాదవ్, రొసోవ్ పేరిట ఉండేది. వీరిద్దరు 9 సిక్సర్లు సాధించారు.



## ఉత్కంఠ పోరులో పట్నా పైరేట్స్ విజయం




ప్రోకబడ్డీ ప్రీమియర్ లీగ్(పీకేఎల్) సీజన్- 11 ఆసక్తికరంగా సాగుతోంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం జరిగిన హోరాహోరీ పోరులో జైపూర్ పింక్ పాంథర్స్‌పై పట్నా పైరేట్స్ 43-41 తేడాతో విజయం సాధించింది. ఈ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన పట్నాకు ఇది నాలుగో విజయం. మరోవైపు జైపూర్‌కు ఇది మూడో ఓటమి. మ్యాచ్ ఆరంభం నుంచే జైపూర్-పట్నా హోరాహోరీగా పోటీపడ్డాయి. ఇరు జట్లు ప్రత్యర్థిని చెరోసారి ఆలౌట్ చేశాయి. అయితే తొలి అర్ధభాగం ముగిసేసరికి పట్నా నాలుగు పాయింట్ల ఆధిక్యంతో 25-21తో నిలిచింది. సెకండ్ హాఫ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ కాస్త పైచేయి సాధించింది. రైడింగ్, ట్యాకిల్‌లో సత్తాచాటి పట్నా పైరేట్స్‌ను మరోసారి ఆలౌట్ చేసింది. అయితే అంతిమంగా విజయానికి రెండు పాయింట్ల దూరంలో నిలిచిపోయింది. పట్నా పైరేట్స్‌లో అయాన్ 14 పాయింట్లు, దేవాంక్ 11 పాయింట్లతో సత్తాచాటారు. జైపూర్ పింక్ పాంథర్స్‌లో కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ 20 పాయింట్లతో పోరాడాడు. కాగా, అంతకుముందు జరిగిన మరో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌పై దబాంగ్ ఢిల్లీ 39-26తో ఘన విజయం సాధించింది. నాలుగు మ్యాచ్‌ల్లో వరుస ఓటముల అనంతరం గురువారం గెలుపు బాట పట్టిన ఢిల్లీ మరో మ్యాచ్‌లో నెగ్గింది. ఆది నుంచే తమిళ్ తలైవాస్‌పై ఢిల్లీ పైచేయి సాధించింది. ఫస్ట్ హాఫ్ ముగిసేసరికి 16-10తో ఆధిక్యంలో నిలిచింది. సెకండ్ హాఫ్‌లో మరింత జోరు పెంచింది. ప్రత్యర్థి జట్టును ఒకసారి ఆలౌట్ చేసి భారీ తేడాతో విజయాన్ని అందుకుంది. అషు మాలిక్ 12 పాయింట్లతో విజయంలో కీలకపాత్ర పోషించాడు. తమిళ్ జట్టులో నరేందర్ (6) టాప్ స్కోరర్. కాగా, ఇవాళ రాత్రి 8 గంటలకు పుణెరి పల్టాన్‌తో తెలుగు టైటాన్స్, రాత్రి 9 గంటలకు బెంగళూరు బుల్స్‌తో బెంగాల్ వారియర్స్ తలపడనుంది.

# అక్షర్‌పై వేటు.. రమన్‌దీప్ సింగ్ జట్టులోకి



దక్షిణాఫ్రికాతో జరుగుతున్న నాలుగు టీ20ల సిరీస్‌ను భారత్ ఘనంగా బోణీ కొట్టింది. డర్బన్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో టీమిండియా 61 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి సఫారీలను చిత్తు చేసింది. అదే జోరులో సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా ఆదివారం జరగనున్న రెండో టీ20లోనూ గెలవాలని టీమిండియా పట్టుదలతో సిద్ధమవుతోంది. మరోవైపు రేపటి మ్యాచ్‌లో గెలిచి భారత్ ఆధిక్యాన్ని 1-1తో సమం చేయాలని సౌతాఫ్రికా ఉవ్విళ్లూరుతోంది. భారత కాలమాన ప్రకారం ఆదివారం రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది. అయితే రెండో టీ20లో తుదిజట్టులో మార్పులు చేయాలని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ భావిస్తున్నారు. విన్నింగ్ కాంబినేషన్ మార్చడానికి ఇష్టం లేకపోయినా యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. కేకేఆర్ రిటైన్డ్ ప్లేయర్, ఆల్‌రౌండర్ రమన్‌దీప్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయనున్నాడు. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ స్థానంలో అతను జట్టులోకి రానున్నాడు. తొలి టీ20లో భారత్ 202 పరుగులు భారీ స్కోరు చేసినప్పటికీ చివరి 6 ఓవర్లలో40 పరుగులే చేసింది. పేస్‌తో పాటు హార్డ్ హిట్టర్ రమన్‌దీప్ జట్టులో ఉంటే భారత్ మరింత భారీ స్కోరు చేయగలదని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తోంది. అంతేగాక తొలి టీ20లో అక్షర్ పటేల్‌ను బౌలింగ్ పరంగా సూర్య ఎక్కువగా ఉపయోగించలేదు. ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ ఇచ్చాడు. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌తో స్పిన్ బౌలింగ్ బలంగా ఉండటంతో రమన్‌దీప్‌కు అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. రమన్‌దీప్ బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు అద్భుతమైన ఫీల్డర్. కాగా, భారత్ - దక్షిణాఫ్రికా ఇప్పటివరకు 28 మ్యాచ్‌లు ఆడగా టీమిండియా 16 మ్యాచ్‌ల్లో, సఫారీలు 11 పోరుల్లో గెలిచాయి. అయితే సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో భారత్‌పై దక్షిణాఫ్రికాదే పైచేయి.

**సౌతాఫ్రికాతో తొలి టీ20కి భారత తుది జట్టు (అంచనా)**

అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, రింకూ సింగ్, హార్దిక్ పాండ్య, రమన్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, అవేశ్ ఖాన్. **భారత జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, రింకూ సింగ్, తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రమన్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, విజయ్‌కుమార్ వైశాక్, అవేశ్ ఖాన్, యశ్ దయాల్.

### సంజు శాంసన్ విధ్వంసం మా పరాజయానికి

## ప్రధాన కారణం : మార్క్‌రమ్



దక్షిణాఫ్రికాతో జరుగుతున్న నాలుగు టీ20ల సిరీస్‌ను భారత్ ఘనంగా బోణీ కొట్టింది. శుక్రవారం దర్బన్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో టీమిండియా 61 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి సఫారీలను చిత్తు చేసింది. శతకంతో కదం తొక్కిన సంజు శాంసన్ (107బీ 50 బంతు ల్లో, 7 ఫోర్లు, 10 సిక్సర్లు) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 202 పరుగులు చేసింది. సంజు శాంసన్ టాప్ స్కోరర్. మ్యాచ్ అనంతరం ఓటమి గురించి దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ మాట్లాడాడు. ఓటమికి గల కారణాలు వివరించాడు.

ఛేదనలో శుభారంభం దక్కకపోవడం, సంజు శాంసన్ విధ్వంసం తమ పరాజయానికి ప్రధాన కారణాలుగా పేర్కొన్నాడు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం తప్పుడు నిర్ణయంగా భావించట్లేదని మార్క్‌రమ్ చెప్పాడు. "టాస్ ప్రభావం చూపించిందని అనుకోవట్లేదు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కొత్త బంతులకు ఎక్స్‌ట్రా బౌన్స్ లభించాయి. బంతి పాతైన తర్వాత బ్యాటింగ్‌కు అనుకూలమైంది. అయితే మేం మెరుగ్గా ఛేదన ఆరంభించాల్సి ఉంది. అక్కడే మేం మ్యాచ్‌ను కోల్పోయాం. సంజు శాంసన్ అద్భుతంగా ఆడాడు. మా బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు. అతన్ని ఆపలేకపోయాం. శాంసన్‌కు హ్యాట్సాఫ్. గ్రూప్‌గానే కాకుండా వ్యక్తిగతంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చే మ్యాచ్‌లో సత్తాచాటుతాం" అని మార్క్‌రమ్ అన్నాడు. ఆదివారం సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా రాత్రి 7.30 గంటలకు రెండో టీ20 ప్రారంభం కానుంది.



### అభిషేక్ శర్మకు

## గోల్డెన్ ఛాన్స్ మిస్

ఐపీఎల్-2024లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్‌గా మారాడు అభిషేక్ శర్మ. యువరాజ్ సింగ్ ప్రియ శిష్యుడిగా అంచనాలకు మించి రాణించాడు. ఎస్ఆర్‌హెచ్ ఫైనల్స్‌కు చేర్చడంలో కీలకపాత్ర పోషించాడు. మగధీర సినిమాలో హీరో ఎలివేషన్‌లా.. 30 బంతులకు మించి ఆడకుండా ప్రత్యర్థి పతానాన్ని శాసించాడు. అదే జోరులో టీమిండియాలో చోటు సంపాదించాడు. జింబాబ్వే పర్యటనకు ఎంపికయ్యాడు. అయితే అరంగేట్రంలో డకౌటయ్యాడు. కానీ తర్వాతి మ్యాచ్‌లో సెంచరీతో కదం తొక్కాడు. కానీ ఆ తర్వాత అభిషేక్ రాణించలేకపోతున్నాడు. అనంతరం ఆరు మ్యాచ్‌ల్లో అతడు సాధించిన అత్యధిక స్కోరు 16 మాత్రమే. రెండు సార్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. అయితే టీమిండియా కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు అందుకున్న అనంతరం అభిషేక్‌కు శ్రీలంకతో టీ20 సిరీస్‌కు చోటు దక్కలేదు. అయితే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు భారత్ గురిపెట్టడంతో యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్ రెడ్ బాల్ క్రికెట్‌కు పరిమితమయ్యారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ సిరీస్‌కు చోటు దక్కించుకున్నాడు. కానీ అదే తడబాటు. మూడు మ్యాచ్‌ల్లో దాదాపు 12 సగటుతో 35 పరుగులే చేశాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో అయినా తిరిగి గాడినపడతానుకుంటే మళ్లీ పేలవమైన ప్రదర్శన చేశాడు. ఏడు పరుగులకు పెవిలియన్ బాట పట్టాడు. టీ20 వరల్డ్ కప్ -2024 అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.

దీంతో దశాబ్ద కాలం తర్వాత భారత జట్టులో ఓపెనర్ స్థానం ఖాళీ అయ్యింది. ఈ స్థానంలో 24 ఏళ్ల అభిషేక్ శర్మ కుదురుకుంటే భారత క్రికెట్ భవిష్యత్‌కు కూడా ఢోకా ఉండదని సెలక్టర్లు, బీసీసీఐ భావించి వరుస అవకాశాలు ఇస్తున్నారు. కానీ అభిషేక్ చేజేతులా సువర్ణ అవకాశాల్ని నేలపాలు చేసుకుంటున్నాడు. ఓ ఓపెనింగ్ స్థానానికి యశస్వీ జైస్వాల్ దాదాపుగా ఖరారయ్యాడు. ఇక మిగిలిన ఒక స్థానానికి పోటీ గట్టిగానే ఉంది. శుభ్‌మన్ గిల్, సంజు శాంసన్, రుతురాజ్ గైక్వాడ్ ప్రధానంగా రేసులో ఉన్నారు. అయితే గైక్వాడ్‌కు అవకాశాలు దక్కట్లేదు. గిల్ టెస్టులతో బిజీగా ఉన్నాడు. ఈ దశలో మంచి ఇన్నింగ్స్‌లతో అభిషేక్ ఓపెనర్ స్థానాన్ని సుస్థిరం చేసుకోవచ్చు. కానీ పేలవమైన ఆట ఆడుతున్నాడు. మరోవైపు సంజు శాంసన్ వరుస సెంచరీలతో రోహిత్ స్థానానికి వారుసుడిగా ప్రకటించకుంటున్నాడు.

# భారత జట్టులో కల్లోలం..

### గంభీర్‌పై బీసీసీఐకి ఫిర్యాదు చేసిన ప్లేయర్లు



టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్‌కు మరో సమస్య ఎదురైంది. భారత జట్టులో కొందరు ఆటగాళ్లు గౌతమ్ గంభీర్ అభిప్రాయాలు, వ్యూహాలతో ఏకీభవించట్లేదు. ఈ విషయంపై బీసీసీఐకి ఫిర్యాదు కూడా వెళ్లింది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయానికి గంభీర్‌ను బాధ్యుడిని చేస్తున్న తరుణంలో.. ఈ కొత్త అలజడి అతని కోచ్ పదవికే ఎసరు పెట్టేలా ఉంది. భారత జట్టుకు వైట్ బాల్-రెడ్ బాల్‌కు వేర్వేరుగా కోచ్‌లను నియమించే యోచనలో బీసీసీఐ ఉంది. 91 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలో స్వదేశంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియా వైట్ వాష్‌కు గురైన సంగతి తెలిసిందే. కివీస్‌తో టెస్టు సిరీస్‌ను 0-3తో కోల్పోయి ఈ అపకీర్తి మూటగట్టుకుంది. ఈ ఘోర పరాభవంపై బీసీసీఐ సుదీర్ఘంగా ఆరు గంటల పాటు సమీక్ష నిర్వహించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గంభీర్, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అగార్కర్‌ను బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా ప్రశ్నలు సంధించారు. రెండో టెస్టులో విఫలమైనప్పటికీ మూడో టెస్టులోనూ స్పిన్ పిచ్‌ను ఎందుకు సిద్ధం చేశారు? ఆ మ్యాచ్‌లో బుమ్రాను ఎందుకు తప్పించారు? ఇక ఆస్ట్రేలియా పర్యటనకు ప్రణాళికలు ఏంటి? అని గంభీర్-రోహిత్‌ను బీసీసీఐ ప్రశ్నించింది. అయితే సమీక్షతో సంబంధం లేకుండా గంభీర్‌పై బీసీసీఐకి భారత జట్టులోని కీలక ఆటగాళ్లు ఫిర్యాదు చేశారని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఆటగాళ్ల పేర్లను పేర్కొనకుండా జట్టులోని ప్రధాన సీనియర్లు అని తెలిపాయి. జట్టు వ్యూహాల్లో గంభీర్‌తో విభేదాలు వస్తున్నట్లు సీనియర్లు పేర్కొన్నారని రాసుకొచ్చాయి. కాగా, గౌతమ్ గంభీర్‌కు నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని బీసీసీఐ చివరి అవకాశంగా ఇచ్చినట్లు తెలుస్తోంది. కంగారూల గడ్డపై ఆస్ట్రేలియాను ఓడించకపోతే గంభీర్‌ను కోచ్‌గా టెస్టు ఫార్మాట్ నుంచి తప్పించాలని భావిస్తోంది. గంభీర్ స్థానంలో ఎన్సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్‌ను నియమించాలని యోచిస్తోంది. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో భారత్ విఫలమైతే కోచ్‌తో పాటు సీనియర్ల ఆటగాళ్లపై వేటు విధించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం.

## అగ్రస్థానంలో అర్జున్




చెన్నై: ప్రపంచ నెంబర్ 2 ఇరిగేసి అర్జున్ చెన్నై గ్రాండ్‌మాస్టర్స్ చెస్ టోర్నీ నాలుగో రౌండ్‌లో అర్జున్ విజయం సాధించాడు. ఇరాన్ జీఎం అమీన్‌తో తలపడిన అర్జున్ 52వ ఎత్తులో ప్రత్యర్థికి చెక్ చెప్పాడు. ప్రస్తుతానికి అర్జున్ 3.5 పాయింట్లతో టాప్‌లో, అమెరికా జీఎం అరోనియన్ 2.5 పాయింట్లతో ద్వితీయ స్థానంలో ఉన్నారు. ఇక చెన్నై చాలెంజర్స్ టోర్నీలో ద్రోణవల్లి హారిక మూడో ఓటమిని చవి చూసింది. భారత జీఎం కార్తికేయన్ మురళీతో తలపడిన హారిక 43వ ఎత్తులో పరాజయం పాలైంది. **హంపికి ఐదో స్థానం :** షైంకెంట్: ఫిడే మహిళల గ్రాండ్ ప్రీలో తెలుగు గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఐదో స్థానంతో నిరాశపర్చింది. ఆఖరి రౌండ్‌ను డ్రాగా ముగించిన రష్యా జీఎం అలెగ్జాండ్రా గోర్యాంచ్‌కినా 7 పాయింట్లతో విజేతగా నిలవగా, చైనా జీఎం టాన్ ఝూంగీ ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. శుక్రవారం ముగిసిన ఆఖరిదైన తొమ్మిదో రౌండ్‌ను హంపి డ్రా చేసుకుంది.

# ఆస్ట్రేలియా చేతిలో భారత్‌కు మరో ఓటమి



ఆస్ట్రేలియా పర్యటనను భారత్-ఏ జట్టు పేలవంగా ముగించింది. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన రెండో అనధికారిక టెస్టులోనూ ఓటమిపాలైంది. ఆరు వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. 168 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా నాలుగు వికెట్లు కోల్పోయి 47.5 ఓవర్లలో ఛేదించింది. సామ్ కొన్‌స్టాస్ (73 నాటౌట్‌బీ 128 బంతుల్లో, 7 ఫోర్లు, 1 సిక్సర్), వెబ్‌స్టర్ (46 నాటౌట్‌బీ 66 బంతుల్లో, 6 ఫోర్లు) సత్తాచాటారు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ రెండు వికెట్లు, ముకేశ్ కుమార్, తనుష్ కొటియన్ తలో వికెట్ తీశారు. అయితే ఛేదనలో ఆస్ట్రేలియా తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు కోల్పోయింది. మార్కస్ హారిస్, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్‌లను ప్రసిధ్ కృష్ణ గోల్డెన్ డకౌట్ చేశాడు. కొద్దిసేపటికి ముకేశ్, తనుష్ కూడా వికెట్లు పడగొట్టడంతో ఆసీస్ 73 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది.

అయితే ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన వెబ్‌స్టర్‌తో కలిసి సామ్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. వీరిద్దరు సాధికారికంగా ఆడుతూ ఆసీస్‌ను విజయతీరాలకు చేర్చారు. అంతకుముందు 73/5 ఇవాళ ఆటను ఆరంభించిన భారత్-ఏ జట్టు 77.5 ఓవర్లలో 229 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (68బీ 122 బంతుల్లో, 5 ఫోర్లు) మరోసారి జట్టును ఆదుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో అర్ధశతకంతో సత్తాచాటాడు. తనుష్ కొటియన్ (44బీ 84 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్), ప్రసిధ్ కృష్ణ (29బీ 43 బంతుల్లో, 5 ఫోర్లు) కీలక పరుగులు చేశారు. కాగా, భారత్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (80) పోరాడాడు. నీజర్ నాలుగు వికెట్లు, వెబ్‌స్టర్ మూడు వికెట్లు తీశారు. ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 223 పరుగులు చేసింది. ప్రసిధ్ కృష్ణ నాలుగు వికెట్లు, ముకేశ్ కుమార్, ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లతో పడగొట్టారు. మార్కస్ హారిస్ (70) టాప్ స్కోరర్.

## రాజస్థాన్ 425 ఆలౌట్

జైపూర్: రాజస్థాన్ బ్యాటర్లు మహిపాల్ లోమ్రోర్ (150 బంతుల్లో 111), శుభం గర్వాల్ (107 బంతుల్లో 108) మూడో రోజు ఆటలో శతకాల మోత మోగించారు. మూడో రోజైన శుక్రవారం ఓవర్‌నైట్ స్కోరు 117/1 తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌ను కొనసాగించిన రాజస్థాన్ 425 వద్ద ఆలౌటై 15 పరుగుల ఆధిక్యాన్ని అందుకుంది. హైదరాబాద్ బౌలర్లలో తన య్ (3/104) మూడు, మిలింద్, రోహిత్ రాయుడు చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన హైదరాబాద్ ఆట ముగిసేసరికి 7 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 36 పరుగులు చేసింది.ఓపెనర్లు అభిరథ్ రెడ్డి (28), తన్మయ్ అగర్వాల్ (8) ఉన్నారు.

# కిరణ్ అబ్బవరం సినిమాను వదల్లేదు



కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన చిత్రం 'క'. తన్వీరామ్, నయన సారిక హీరోయిన్స్‌గా నటించిన ఈ చిత్రానికి సుజీత్, సందీప్ దర్శకులు. చింతా గోపాల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేశారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం సంచలన విజయం దిశగా పయనిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం గ్రాండ్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న బన్నీవాస్ 'క' టీమ్‌ను అభినందించారు. ఆయన మాట్లాడుతూ "నాకు మనస్ఫూర్తిగా అనిపిస్తే తప్ప నేను ఇలాంటి వేడుకలకు రాను. ఈసినిమా గురించి మనస్ఫూర్తిగా మాట్లాడాలి అని అనుకున్నాను. అందుకే వచ్చాను. నాకు ఈ సినిమా నిజంగా బాగా నచ్చింది. నేను ఎన్నో కథలు విన్నాను. ఎన్నో వందల కథలు వినడం వల్ల సినిమా గురించి ఎంతో కొంత ఎక్స్‌పెక్ట్ చేస్తాం. కానీ ఈ సినిమా క్లైమాక్స్ నేను ఎక్స్ పెక్ట్ చేయలేదు. ఇలాంటి పతాక సన్నివేశాలు వస్తాయని నేను గెస్ చేయలేదు. ఈ మధ్య కాలంలో గ్రేట్ స్క్రీన్‌ప్లే ఇది. స్క్రీన్‌ప్లేలో చిన్న తప్పు కూడా లేదు.. ఈ మధ్య కాలంలో చూసిన బెస్ట్ స్క్రీన్‌ప్లే ఇది. పతాక సన్నివేశాల్లో ఈ సినిమా స్క్రీన్‌ప్లే విషయంలో క్లాప్స్ పడ్డాయి. మీరు ఎంత గొప్ప రచయిత అయినా ఈ సినిమా క్లైమాక్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తే మీరు దేవుళ్లతో సమానం. ఈ సిని మాలో పనిచేసిన అందరికి శుభాకాంక్షలు. అందరికి మంచి భవిష్యత్ వుండాలని కోరుకుంటున్నాను. ఈ నిర్మాత గట్స్ అభినందనీయం. ఈ సినిమా బడ్జెట్ విని షాక్ అయ్యాను. కిరణ్, వంశీ నాకు నా మనసుకు దగ్గరయిన వ్యక్తులు. వంశీ నందిపాటి నాకు రేట్ చెప్పకుండా కొన్నాడు. రేట్ తెలిసి షాక్ అయ్యాను. నాకు కూడా ఈ నెంబర్ తెలిసి కంగారు పడ్డాను. సినిమా చూసిన తరువాత వీళ్ల క్యాలికేలేషన్స్ వంశీ నమ్మకం నిజమైంది. సక్సెస్ పాయింట్ వద్దకు వెళ్లే వరకు ఫైట్ చేయాలి. ఈ టీమ్ మరిన్ని విజయాలు అందుకోవాలి అన్నారు.

# వాసు లాంటి క్యారెక్టర్ దొరకడం యాక్టర్‌గా నా అదృష్టం



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్ మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

'మట్కా' కథ ఎలా ఉండబోతోంది ?

వాసు అనే అబ్బాయి కథే మట్కా. తను బర్మా నుంచి శరణార్థిగా వైజాగ్ వస్తాడు. 1958 నుంచి 82 వరకు తను అంచెలంచెలుగా ఎలా ఎదిగాడు అనేది చూపిస్తాం. వాసు అనే అబ్బాయి లైఫ్ స్టోరీ ఇది.

మట్కా కింగ్ రతన్ ఖత్రి క్యారెక్టర్‌తో వాసుకి పోలిక ఉందా?

డైరెక్టర్ ఈ కథని తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా చేద్దామని భావించారు. రతన్ ఖత్రి ది ముంబై నేపథ్యం. తను పాకిస్తాన్ నుంచి ముంబై వచ్చారు. పైగా ఆయన చేసిన పనులను జనాలు రూమర్స్ లా మాట్లాడుకోవడమే తప్పితే కొన్నిటికి ఆధారాలు లేవు. సెల్ ఫోన్స్ లేని రోజుల్లో దేశం మొత్తం ఒకే నెంబర్‌ని ఒకే రోజు పంపించడాని చెప్తుంటారు. తను ఎలా పంపించాడో ఎవరికీ తెలియదు. మా డైరెక్టర్ ఒకవేళ తనే మట్కా కింగ్ అయి ఉంటే తను ఎలా చేసేవారో అని ఆలోచించి ఆయనకు వచ్చిన ఐడియాస్ తో వాసు క్యారెక్టర్ ని డిజైన్ చేశారు.

వాసు క్యారెక్టర్ కోసం ఎలాంటి హోం వర్క్ చేశారు?

మేజర్ హోంవర్క్ అంటే డైరెక్టర్‌తో చాలా టైం స్పెండ్ చేశాను. చాలాసార్లు స్క్రిప్ట్ చదివాను. క్యారెక్టర్‌లోకి తీసుకురావడానికి అది చాలా హెల్ప్ చేస్తుంది. చదువుతున్నప్పుడే వాసు క్యారెక్టర్ ఎలా ఉం టుందో ఒక అంచనాకొస్తాం. దానితో ఒక స్ట్రక్చర్ బిల్డ్ అవుతుంది. తను ఎలా కూర్చుంటాడు? ఎలా నడుస్తాడు? ఎలా సిగరెట్ కాలు స్తాడు? ఇవన్నీ ఒక చదువుతున్నప్పుడే ఐడియా వచ్చేస్తుంది.

ఇక ఉత్తరాంధ్ర యాస విషయానికి వస్తే వాసు బర్మా నుంచి వస్తాడు కాబట్టి తను ఆ యాస మాట్లాడాల్సిన అవసరం బిగినింగ్ లోనే ఉండదు. ఆ క్యారెక్టర్ జర్నీ జరుగుతున్న కొద్దీ అక్కడ యాస పడు తుంది. తన ఏజ్ పెరిగిన కొద్దీ తన క్యారెక్టర్ తో పాటు బ్యాడీ లాం గ్వేజ్, యాస పాలిష్ అవుతుంది.

మట్కా ప్రొడక్షన్ డిజైన్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. షూటింగ్ లొకేషన్లో అవతలి యాక్టర్‌తో కూర్చుని మాట్లాడుతున్నప్పుడు ఆయన ఇచ్చిన రెస్పాన్స్ కూడా హెల్ప్ అయ్యింది. సినిమా కోసం స్క్రిప్ట్ రీడింగ్ సెషన్స్ కూడా చేశాం.

కరుణ కుమార్ గత సినిమాల్లో కుల వివక్ష అనేది ఎక్కడో అండర్ లైన్ గా ఉంటుంది. ఇందులో ఎలాంటి పాయింట్ ని టచ్ చేశారు?

మట్కా సందేశాత్మక చిత్రం కాదు. ఇది ప్రాపర్ కమర్షియల్ మాస్ ఫిలిం. వాసు క్యారెక్టర్‌లో తనకి ఎవడూ హెల్ప్ చేయడనే ఒక బాధ, కోపం కనిపిస్తుంది. వాసు క్యారెక్టర్ తో ట్రావెల్ చేస్తున్న కొద్దీ తను చెప్పేది కొన్నిసార్లు నిజం అనిపిస్తుంది. కొన్నిసార్లు పాపమనిపిస్తుం. కొన్నిసార్లు ఆ క్యారెక్టర్ మీద కోపం కూడా వస్తుంది. ప్రతి ఈ మనిషిలో ఐదేళ్ల కు ఒకసారి తన వ్యక్తిత్వం ఎక్కడో చోట మారుతూ ఉంటుంది. వాసు క్యారెక్టర్ లో ఇవన్నీ కనిపిస్తాయి. ఈ దేశంలో చెలామణి అయ్యే ప్రతీ రూపాయిలో 90 పైసలు ఒక్కడే సంపాదిస్తాడు. మిగతా 10 పైసల గురించి 99 మంది కొట్టుకుంటారు. వాసు ఆ ఒక్క పెర్సెంట్‌లో వుండాలనుకుంటాడు. ఇది కాన్సెప్ట్ అఫ్ ది ఫిల్మ్.

ఈ సినిమా ని ఒప్పుకోవడానికి ప్రధాన కారణం?

మట్కా సినిమాని ఒప్పుకోవడానికి వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ రీజన్ క్యారెక్టరైజేషన్. చాలా స్ట్రాంగ్ గా రాసిన క్యారెక్టర్ ఇది. మంచి, చెడు అని కాదు.. ఆడియన్స్ థియేటర్స్ లో కూర్చున్నప్పుడు ఒక క్యారెక్టర్ తో కనెక్ట్ అవ్వాలి, ఆ క్యారెక్టర్ తో ట్రావెల్ అవ్వాలి, వాడు గెలవాలనుకోవాలి, వాడిని ప్రేమించాలి.. అదే కమర్షియల్ సినిమా ఫార్ములా. అలా చూసుకుంటే వాసు క్యారెక్టర్ తో ఆడియన్స్ అందరూ కనెక్ట్ అవుతారు. 60, 70 టైమ్స్ లోకి ఆడియన్స్ వెళ్తారు. రెండున్నర గంటలు వాసు తో పాటు ట్రావెల్ అవుతారు. మాస్ ఆడియన్స్ ని టార్గెట్ చేసి చేసిన సినిమా ఇది.

# 'రైటర్స్ టాలెంట్ హంట్' అనౌన్స్



ప్రతిభావంతులైన రచయితలను ప్రోత్సహించేందుకు టాలెంట్ హంట్‌ను సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ కంపెనీస్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాస్ మూవీ మేకర్స్, డైరెక్టర్ సాయి రాజేశ్ అమృత ప్రొడక్షన్స్ సహకారంతో ప్రకటించింది ఆహా ఓటీటీ. ఈ టాలెంట్ హంట్ ద్వారా ప్రతిభ గల రచయితలను వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ టాలెంట్ హంట్ వివరాలను తెలిపే కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆహా ఓటీటీ కంటెంట్ హెడ్ వాసుదేవ్ కొప్పినేని మాట్లాడుతూ - అల్లు అరవింద్ ఎప్పుడూ న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తుంటారు. ఇప్పటికే పలువురు ఆయన ప్రోత్సాహంతో ఇండస్ట్రీకి పరిచయమై మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అరవింద్ బాటలోనే ఆహా పయణిస్తోంది. ఆహా ద్వారా యంగ్ టాలెంట్ ఇంట్రడ్యూస్ అవుతున్నారు. ఇది మరింతగా కొనసాగించేందుకే మాస్ మూవీ మేకర్స్ ఎస్ కేఎన్, అమృత ప్రొడక్షన్స్ సాయి రాజేశ్‌తో మేము రైటర్ టాలెంట్ హంట్ నిర్వహిస్తున్నా అన్నారు.

# 'కంగువా'లో పాట పాడిన శ్రద్ధా దాస్



శంకర్ తో పని చేయడం అదృష్టం.. రామ్ చరణ్గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జనవరి 10, 2025న మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది. నవంబర్ 9న లక్నోలో ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్ చరణ్ మాట్లాడుతూ.. 'అందరికీ నమస్కారం. మా కోసం ఇక్కడి వరకు వచ్చిన మీడియా, ఫ్యాన్స్ అందరికీ థాంక్స్. శంకర్‌ని ఈ రోజు మిస్ అవుతున్నాం. ఆయన ఫైనల్ పనుల్లో బిజీగా ఉన్నారు. ఆయనతో కలిసి పని చేయడం అదృష్టం. ఇండియాలో లక్నో చాలా పెద్ద నగరం. ఇక్కడ మనుషులు మనసులు కూడా చాలా పెద్దవి. మా గత చిత్రాన్ని ఇక్కడ పెద్ద మన సుతో ఆదరించారు. ఈ రోజు ఇక్కడ టీజర్ లాంచ్ జరగడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

# నవంబర్ 22న 'దేవకీ నందన వాసుదేవ'



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ'తో అలరించడానికి సిద్ధంగా వున్నారు. గుణ 369తో హిట్ కొట్టిన అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడ క్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ముందుగా ఈ చిత్రాన్ని నవంబర్ 14న విడుదల చేయాలని భావించారు. అయితే, విడుదల తేదీని ఒక వారం ముందుకు తీసుకెళ్లారు. దేవకీ నందన వాసుదేవ ఇప్పుడు నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్ల కోసం మేకర్స్‌కి ఒక వారం అదనంగా లభిస్తుంది. ఇప్పటికే పాటలు, గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమాలో అశోక్ గల్లా కంప్లీట్ మాస్, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ సూచించినట్లుగా ఈ యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టై నర్‌లో డివైన్ ఎలిమెంట్స్ కూడా వున్నాయి.

# 'కంగువా'లో పాట పాడిన శ్రద్ధా దాస్




నటిగా శ్రద్ధా దాస్‌కి మంచి పేరు ఉంది. ఇక ఇప్పుడు ఆమె ప్రొఫెషనల్ ప్లేబ్యాక్ సింగర్‌గా మారిపోయారు. ఇప్పుడు ఆమెను గాయనిగా ప్రేక్షకులకు దేవీ శ్రీ ప్రసాద్ పరిచయం చేస్తున్నారు. సూర్య నటించిన పాన్ ఇండియా చిత్రం కంగువాలో శ్రద్ధాదాస్ ఓ పెప్పీ సాంగ్‌ను ఆలపించారు. సూర్య, దిశాపటాని, బాబీ డియోల్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కించిన ఈ చిత్రం నవంబర్ 14న రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కంగువా చిత్రంపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. కంగువా నుంచి వచ్చిన యోలో పాట అందరినీ అలరించింది. యూట్యూబ్‌లో ఇప్పటికే మిలియన్ల వ్యూస్ సాధించింది. దేవి శ్రీ ప్రసాద్, శ్రద్ధా దాస్, సాగర్ గాత్రం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాకేందు మౌళి సాహిత్యం అందరినీ ఆకట్టుకుంది. యోలో పాటలోని శ్రద్ధా దాస్ గాత్రం అందరినీ ఆకట్టుకుంటోంది.

# "డ్రింకర్ సాయి" ఫస్ట్ లుక్



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. "డ్రింకర్ సాయి" సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ ను స్టార్ డైరెక్టర్ మారుతి లాంఛ్ చేశారు. "డ్రింకర్ సాయి" ఫస్ట్ లుక్, టైటిల్ ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయని ప్రశంసించిన మారుతి మూవీ టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు. త్వరలోనే "డ్రింకర్ సాయి" సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.

# స్ట్రీమింగ్‌కు రెడీ అయిన రక్షిత్ అట్లూరి "ఆపరేషన్ రావణ్"




రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్ కుమార్ ముఖ్య పాత్రలో నటించిన సినిమా "ఆపరేషన్ రావణ్". ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ బాషల్లో రూపొందించారు. సంగీర్తన విపిన్ హీరోయిన్ గా నటించింది. ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ కు వచ్చింది "ఆపరేషన్ రావణ్" సినిమా. ఈనెల 2వ తేదీ నుంచి ఈ సినిమా ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది.

"ఆపరేషన్ రావణ్" సినిమాకు ఆహా ఓటీటీలో మంచి రెస్పాన్స్ వస్తోంది. సస్పెన్స్ థ్రిల్లర్స్ ఇష్టపడే ఆడియెన్స్ ను ఆకట్టుకుంటున్న ఈ సినిమా ఆహాలో ట్రెండింగ్ అవుతోంది.

# భరత్ రామ్ హీరో గా 'ఏ రోజైతే చూశానో నిన్ను'



చెక్, బుర్రకథ, రంగ రంగ వైభవంగా వంటి సినిమాల్లో చైల్డ్ హీరోగా నటించిన భరత్ రామ్ హీరోగా ఇనావర్స్ సినిమా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ హౌస్ నుంచి స్క్రీన్ ప్లే మరియు విజువల్ ఎఫెక్ట్స్ లో సుపరిచితుడు అయిన రాజు బొనగాని దర్శకత్వంలో వస్తున్న సినిమా 'ఏ రోజైతే చూశానో నిన్ను'. గతంలో మహేష్ బాబు, నాగర్జున, రవితేజ, హీరోలుగా ఇనావర్స్ సినిమా ఫ్యాక్టరీ నుంచి ఎన్నో విజయవంతమైన సినిమాలు రాగా ఇప్పుడు భరత్ రామ్ ని హీరోగా పరిచయం చేస్తూ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన మ్యూజిక్ సిటింగ్స్ జరుగుతున్నాయి. అతి త్వరలో హీరోయిన్ ను కూడా ఎంపిక చేసి డిసెంబర్‌లో షూట్ మొదలుపెడుతున్నట్టుగా మేకర్స్ తెలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-